నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

చదువు పుస్తకాలు జ్ఞానాభివృద్ధికై
వ్రాతతోనే నీవు వాసికెక్కు
చదువు రాయుటెల్ల చక్కగా నేర్వగా
బంగరు భవితంట బాలురకును

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 203 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 2-11-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00




## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

- కెనడా, ఫ్రాన్స్ ప్రతినిధులకు సిఎం వినతి
- ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చ

**హైదరాబాద్ నవంబర్ 01(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించారు ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనర్‌కు వివరించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు

-మిగతా 2 లో

## అహనా పెళ్ళంట సీన్

# బీఆర్ఎస్‌దే

**బీఆర్ఎస్,బీజేపీలది లోపాయికారి ఒప్పందం**

- నిరుద్యోగులకు ఆశ చూపి పదేళ్ళు భోగం
- ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా నడిపిన చరిత్ర
- కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన టీపీసీసీ చీఫ్




**హైదరాబాద్ నవంబర్ 01(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అహనా పెళ్ళంట మాట బీఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోతుందని కౌంటర్ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చారు.సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి.. కేబినెట్‌లో ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని దుయ్యబట్టారు. ఈమేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్

-మిగతా 2 లో



## ఆపరేషన్ సిందూర్ 2.0 కు సిద్ధంగా ఉన్నాం

- ఆపరేషన్ సింధూర్ 2.0కు భారత సాయుధ దళాలు సిద్ధం
- పాక్ తగిన గుణపాఠం నేర్చుకుంది
- పాక్ ప్రేలాపనలపై ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేది

**భోపాల్,** అఫ్ఘానిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌పై నోరు పారేసుకుంటున్న పాక్‌కు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ మరోమారు గట్టి వార్నింగ్ ఇచ్చారు. పాక్ మళ్లీ ఏదైనా మూర్ఖపు చర్యకు దిగితే ఆపరేషన్ సిందూర్ రెండో రౌండ్‌కు తాము రెడీగా ఉన్నామని అన్నారు. ఆపరేషన్ సింధూర్ 2.0కు భారత సాయుధ దళాలు సిద్ధంగా ఉన్నాయి. త్రివిధ దళాధిపతులు సాయుధ దళాలను ముందుండి నడిపిస్తే మమల్ని ఎవరూ ఎదుర్కోలేరని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం రేవా జిల్లాలోని సైనిక్ స్కూల్‌ను సందర్శించిన సందర్భంగా ఆయన ఈ హెచ్చరిక చేశారు. ఆపరేషన్ సిందూర్ ముగింపు ఎప్పుడో భారత్ తప్ప ఇతరులెవరూ నిర్ణయించలేరని కూడా తేల్చి చెప్పారు. పాక్ తగిన గుణపాఠం నేర్చుకుందని తాము భావించినప్పుడే ఆపరేషన్ సిందూర్ ముగుస్తుందని అన్నారు.సైన్యానికి నేతృత్వం వహిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ, నావికాదళాధిపతి అడ్మిరల్

-మిగతా 2 లో

## ఎన్డీఏవి విభజన రాజకీయాలు

- సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లింపు
- ఎన్నికల ప్రచారంలో ప్రియాంక విమర్శలు



**పాట్నా,** ఎన్నికల్లో గెలిచేందుకు ఎన్డీయే సర్కారు విభజన రాజకీయాలకు పాల్పడుతోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. నకిలీ జాతీయవాదాన్ని ప్రచారం చేస్తోందని విమర్శించారు. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేకపోవడంతోనే.. ఓట్ల చోరీకి పాల్పడుతోందని భాజపాపై మండిపడ్డారు. ఓట్ల తొలగింపు అనేది హక్కుల ఉల్లంఘనతో సమానమని పేర్కొన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెగుసరాయ్‌లో తన తొలి ప్రచార సభలో ఈమేరకు ప్రసంగించారు. దేశాభివృద్ధికి బిహార్ ఎంతో దోహదపడిందని, రాష్ట్రాభివృద్ధి విషయంలో మాత్రం వెనుకబడిపోయిందన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీలను భాజపా నేతలు విమర్శిస్తున్నారు. నిరుద్యోగం, వలసల వంటి అసలైన సమస్యలను

-మిగతా 2 లో


## నేను తెలంగాణ ప్రజల బాణాన్ని

- సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం సాగుతున్నా
- జాగృతి జనం బాటలో అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు




**కరీంనగర్, నవంబర్ 01(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జాగృతి అధ్యక్షురాలు కవిత చేపట్టిన జాగృతి జనం బాట పాదయాత్ర జిల్లా పరిధిలోఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి విశేషమైన స్పందన వస్తోందని పేర్కొన్నారు. నేను తెలంగాణ ప్రజల బాణాన్ని. ప్రజల కోసం, సమాజం కోసం నా గొంతు వినిపిస్తూనే ఉంటానని కవిత స్పష్టం చేశారు. సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం అన్ని వర్గాల వారినీ కలుపుకొని ముందుకు సాగుతున్నాం. విద్య, వైద్యం వంటి కీలక అంశాలు ఇంకా

-మిగతా 2 లో



## దేశంలో అత్యంత పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా కేరళ

- దారిద్ర్య రహిత రాష్ట్రంగా కేరళ
- అత్యంత దుర్భర పేదరిక నిర్మూలన
- వివిధ కార్యాక్రమాల ద్వారా దీనిని సాధించాం
- కేరళ అవరణ దినోత్సవం సందర్భంగా సిఎం ప్రకటన
- అసెంబ్లీలో విజయన్ ప్రకటన...నిరసనగా విపక్షం వాకౌట్

**తిరువనంతపురం,** దారిద్ర్య రహిత రాష్ట్రంగా కేరళ అవతరించినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో ప్రకటించారు. దేశంలో అత్యంత దుర్భర పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా గుర్తింపు పొందిందన్నారు. కేరళ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం ఈ విషయాన్ని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 21,263 మందికి మొదటిసారిగా రేషన్ కార్డులు, ఆధార్, పెన్షన్లు వంటి ముఖ్యమైన పత్రాలు మంజూరు చేసిందని తెలిపారు. 4,394 కుటుంబాలకు జీవనోపాధి ప్రాజెక్టుల ద్వారా పని కల్పించామన్నారు. ప్రజలందరికీ సమాన హక్కులు నివాసం, విద్య, వైద్యం అందుతున్నట్లు తెలిపారు. దీనివల్ల రాష్ట్రం అత్యంత దుర్భర పేదరికం నుంచి బయటపడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కాగా కాంగ్రెస్ నేతృత్వం లోని ప్రతిపక్షాలు పినరయి విజయన్ ప్రకటనను తప్పుబట్టాయి. ప్రభుత్వం తప్పుడు ప్రకటనలతో ప్రజలను మోసం చేస్తోందని విమర్శించాయి. ప్రతిపక్ష నేత సతీశన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చేసిన ప్రకటన భారీ మోసం అని విమర్శించారు. ప్రభుత్వ ప్రకటనను వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష నేతలు సభ నుంచి వాకౌట్ చేశారు. నవంబర్ 1న కేరళ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా

-మిగతా 2 లో

## పాక్‌కు అనుకూలంగా సీఎం వ్యాఖ్యలు



- కాంగ్రెస్‌ది ముందునుంచి అదే ధోరణి
- ఎక్స్ వేదికగా మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 01(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పాకిస్థాన్ మీద కాంగ్రెస్ పార్టీ ప్రేమ, అభిమానం అజరామరమని.. గురువు నుంచి శిష్యుడి దాకా అదే వ్యామోహం అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి స్పందిస్తూ..

-మిగతా 2 లో



## కేటీఆర్‌వి అహంకపూరిత వ్యాఖ్యలు

- ఆయనపై ఈసీ సుమోటో కేసు పెట్టాలి
- అక్రమ సంపాదనతో కేటీఆర్‌లో అహం
- జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం
- మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా

**హైదరాబాద్ నవంబర్ 01(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేడి రోజురోజుకీ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. పది సంవత్సరాల పాలనలో అక్రమంగా సంపాదించిన అహంతో, ఓటర్లను కొనుగోలు చేసే ప్రయత్నం చేయడం తగదని ఆయన విమర్శించారు. ఓటు కి 5 వేల రూపాయలు అడుక్కోండి అని చెప్పడం అక్షేపణీయం అని వ్యాఖ్యానించిన ఆయన, ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ సుమోటోగా తీసుకుని కేటీఆర్‌పై కేసు నమోదు చేయాలని

-మిగతా 2 లో




## వైకాపా ఓ పెద్ద ఫేక్ పార్టీ

- వారి జీవితమే ఫేక్ అని ఎద్దేవా
- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణిలో చంద్రబాబు

**సత్యసాయి,** వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ పార్టీకి ఏమీ దొరకటం లేదని.. వారి జీవితమే ఫేక్ అని ఎద్దేవా చేశారు. శనివారం సత్యసాయి జిల్లాలోని పెద్దన్నవారి పల్లిలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పేదలసేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. మాజీ మంత్రి వివేకానంద రెడ్డిని గొడ్డలితో చంపి తనపై నెట్టేశారని ఫైర్ అయ్యారు సీఎం చంద్రబాబు. సాక్షిలో గుండెపోటు అని వస్తే తానూ నమ్మేశానని.. తానెప్పుడూ రాగద్వేషాలతో పనిచేయని స్పష్టం చేశారు. ఓ సర్కిల్ ఇనస్పెక్టర్‌ని దగ్గర పెట్టుకుని రక్తం పడిన గదిని కడిగేశారని... ఆధారాలు చెరిపేశారని విమర్శించారు. వివేకా కుమార్తె ఫిర్యాదు చేసిన తర్వాత అప్పుడు గొడ్డలి పోటని ప్లేటు ఫిరాయించారని మండిపడ్డారు. వివేకా హత్య ఘటనలో ఏమరుపాటుకు గురయ్యామని చెప్పుకొచ్చారు. కోడికత్తి డ్రామా, గులకరాయి డ్రామాలు ఆడారని విమర్శించారు. అలాంటి వాళ్లకు రాజకీయాలు చేసేందుకు అర్హత ఉందా..? అసలు వారికి పార్టీగా ఉండే అర్హత ఉందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు.


-మిగతా 2 లో

## కాంగ్రెస్ తోక కట్ చేయడం

# ఖాయం

**అహనాపెళ్లంట తరహాలో రేవంత్ పాలన**

- ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిన నేతలు
- మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**హైదరాబాద్,నవంబర్ 01(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అహనా పెళ్లంట సినిమా తరహాలో రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని.. కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు అని.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తరించేందుకు రెడీగా ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. తెలంగాణ టీడీపీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు.. ఆయన సతీమణి, టీడీపీ నాయకురాలు సుజాతతో పాటు పలువురు నేతలు శనివారం నాడు గులాబీ పార్టీలో చేరారు. పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆ నేతలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు కేటీఆర్.

-మిగతా 2 లో

# అహనా పెళ్ళంట సీన్ బీఆర్ఎస్‌దే

(మొదటి తరువాయి)

రెండు పార్టీలు ఒక్కటేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలవడానికి బీఆర్ఎస్ సహకరించిందని ఆరోపించించారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ రుణం తీర్చుకోవడానికి బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని దుయ్యబట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. రాష్ట్రపతి అధ్యక్ష పదవిని నుంచి మొదలుకొని ట్రిపుల్ తలాక్ వరకు బీజేపీకి కేసీఆర్ మద్దతు ఇచ్చారని అన్నారు. డబ్బుతో ఓట్లను కొలవడమనేది అనైతిక చర్య అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్ళు ఇచ్చే రూ.5 వేలు తీసుకోండి.. బీఆర్ఎస్ పార్టీకి ఓటేయండి? అంటూ కేటీఆర్ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ తక్షణమే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మెజార్టీ అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసి ఓట్లు అడుగుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అమాయకులైన నిరుద్యోగులను బలిగొన్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని ఫైర్ అయ్యారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబంలో వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గత ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సాయం చేసిందని.. ఆ రుణాన్ని బీజేపీ ఇప్పుడు తీర్చుకుంటుందని ఆరోపించారు. అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికలో బీజేపీ డమ్మీ క్యాండిడేట్ ను పెట్టిందని విమర్శించారు. యూసుఫ్ గూడలో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో ఆయన బీజేపీ, బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఫేక్ హామీలతో మోసం చేసిందని అన్నారు. ఎంతమందికి రేషన్ కార్డులు ఇచ్చారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 4 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. ఐదేండ్లు మీ మంత్రి వర్గంలో మహిళా మంత్రి ఎందుకు లేరో చెప్పాలని ప్రశ్నించారు. రెండు పార్టీల మధ్య ఉన్న లోపాయి కారి ఒప్పందంతోనే బీజేపీ డమ్మీ అభ్యర్థిని పెట్టిందని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తే విమర్శిచడేంటని మండిపడ్డారు.

# దేశంలో అత్యంత పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా కేరళ

(మొదటి తరువాయి)

శనివారం శాసనసభలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ఓ చారిత్రాత్మక ప్రకటన చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 300 నిబంధన కింద కేరళను తీవ్ర పేదరిక రహిత రాష్ట్రంగా ఆయన అసెంబ్లీలో ప్రకటించారు. ఈ సందర్భంగా విజయన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'ఒక శతాబ్దం క్రితం జరిగిన జాతీయోద్యమం నుంచి పుట్టుకొచ్చిన ఆలోచన నుండే భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. అయితే స్వాతంత్య్రం వచ్చిన తొలినాళ్లలో.. దానిని సాధించడానికి దీర్ఘమైన, తీవ్రమైన పోరాటాలు జరిగాయి. ఆ పోరాటాల ఫలితమే ఐక్య కేరళ ఏర్పడింది. మలయాళీల కల సాకారమైంది. ఐక్య కేరళ ఆవిర్భవించి నేటికి 69 సంవత్సరాలు. కానీ ఈ సంవత్సరం కేరళ అవతరణ దినోత్సవం కేరళ ప్రజలకు, ఒక నవ యుగానికి ప్రారంభంలాంటిది. కేరళను భారతదేశంలోనే మొట్టమొదటి తీవ్ర పేదరికం లేని రాష్ట్రంగా మార్చడంలో మనం విజయం సాధించాము. ఈరోజు జరుపుకునే అవతరణోత్సవం ఓ చారిత్రాత్మకం. చరిత్రలో ఒక స్థానాన్ని ఏర్పర్చుకుందని అన్నారు. శాసనసభ అనేక చారిత్రాత్మక చట్టాలు, విధాన ప్రకటనలకు సాక్ష్యంగా నిలిచింది. నవ కేరళ సృష్టిలో మరో మైలురాయిని గుర్తించే సమయంలో అసెంబ్లీ ఇప్పుడు సమావేశమైంది. 2021లో కొత్త మంత్రిత్వశాఖ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలి మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాల్లో తీవ్ర పేదరికన నిర్మూలన ఒకటి. శాసనసభ ఎన్నికల సమయంలో.. ప్రజలకు ఇచ్చిన అతి ముఖ్యమైన వాగ్దానాలలో ఒకదాన్ని నెరవేర్చడానికి ఇది నాంది కూడా. స్థానిక స్వపరిపాలన శాఖ నాయకత్వంలో, కేరళ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ సమన్వయంతో కేవలం రెండు నెలల్లో తీవ్ర పేదరికంలో నివశిస్తున్న కుటుంబాలను గుర్తించే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ ప్రయత్నంలో ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రతినిధులు, కుటుంబశ్రీ కార్మికులు, స్వచ్ఛంద సేవకులు, అధికారులు సహా ఇతరులు కూడా భాగస్వాములయ్యారు. ఈ ప్రక్రియలో ప్రజాభాగస్వామ్యం కనిపించింది. మొదటగా వడక్కంచెరి మునిసిపాలిటి, అంచుతెంగు, తిరునెల్లి గ్రామ పంచయతీలలో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాం. ఆ తరువాత రాష్ట్రం మొత్తానికి విస్తరించాం. సమాజంలో అన్ని వర్గాల నుండి తీసుకున్న సమిష్టి అభిప్రాయాలు, సూచనల ద్వారా లబ్దిదారుల కుటుంబాలను గుర్తించి చారిత్రాత్మక ప్రాజెక్టును ప్రారంభించాం అని విజయన్ అసెంబ్లీలో అన్నారు. అయితే తీవ్ర పేదరిక రహిత రాష్ట్రంగా కేరళను సిఎం ప్రకటించడంపై ప్రతిపక్షాలు విమర్శించాయి. ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ నేతలు ఇది మోసం అని మండిపడ్డారు. ప్రతిపక్ష సభ్యుల ఆరోపణలపై సిఎం విజయన్ స్పందించారు. ప్రతిపక్షనేత వ్యాఖ్యలు అప్రస్తుతమని విజయన్ తోసిపుచ్చారు. దీనిపై ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయో అర్థంకావడం లేదని అన్నారు. ఇది ఒక చారిత్రాత్మకమైన ప్రకటన. ప్రపంచానికి తెలియజేయడానికి అసెంబ్లీలో ప్రకటించాం. ప్రతిపక్షనేత వి.డి సతీశన్ దానిని మోసం అనే అంటారు. ఎందుకంటే అది అతనికి అలవాటు అని సిఎం అన్నారు. ఈ సందర్భంగా ఈ ప్రభుత్వం తాను నెరవేర్చగల వాగ్దానాలను మాత్రమే చేస్తుంది. చేసిన వాగ్దానాన్ని నెరవేరుస్తుంది. ఇప్పుడు ఇప్పటికే సాధించిన వాటిని నిలబెట్టుకోవడానికి చర్యలు తీసుకుంటాము అని విజయన్ పేర్కొన్నారు. ఃరాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు.. చారిత్రాత్మక ప్రకటన చేసిన రోజున.. నేడు ప్రతిపక్షాలు అసెంబ్లీని బహిష్కరించడాన్ని పార్లమెంటు వ్యవహారాల మంత్రి ఎం.బి రాజేష్ విమర్శించారు. ఇది చరిత్రలో నిలిచిపోతుంది. చరిత్ర ప్రతిపక్షాన్ని దోషులుగా ప్రకటిస్తుంది అని అన్నారు.

# కాంగ్రెస్ తోక కట్ చేయడం ఖాయం

(మొదటి తరువాయి)

వేసిన నామినేషన్ విత్‌డ్రా చేసుకొని మరీ బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్న ప్రవీణ్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు. శ్రీనివాస్ నాయుడు చాలా కాలం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని.. ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారని అన్నారు. మన పార్టీ నుంచి గెలిచి మేయర్ అయిన వ్యక్తి ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదని.. ఇక మేయర్ మనకు ఏం పనులు చేస్తుందని దుయ్యబట్టారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారన్ని ఁ÷ర్ అయ్యారు. ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా.. మెడలో గొలుసు కూడా లాక్కెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ ఇస్తున్నామని చెప్పి భార్యకి ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి డబుల్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కేసీఆర్ అమలు చేశారని.. అలాగే కేసీఆర్ కిట్ ఇచ్చారని కొనియాడారు. తమ హయాంలో ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12వేలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు కేసీఆర్ హయాంలో జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా అన్ని పథకాలు బంద్ అయ్యాయని ఆగ్రహించారు. ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు.. కానీ బెదిరిస్తారా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ నాశనం చేశారని.. రెండేళ్లలో ఏం మంచిపని చేశారో చెప్పాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల ఇళ్లు కూలగొడుతున్నారని ఁ÷ర్ అయ్యారు. హైడ్రా, బుల్డోజర్ పేరుతో పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన ఏ ఒక్క హామీనీ ఈ ప్రభుత్వం అమలు చేయలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. బీసీ, ఎస్సీ డిక్లరేషన్ అంటూ నోటికొచ్చిన 420 హామీలు ఇచ్చారని మండిపడ్డారు. మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో చనిపోతే ఈ నెల 11న బైపోల్ ఎన్నిక వచ్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పారు. భర్త చనిపోయి మాగంటి సునీత ఏడిస్తే.. దాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు డ్రామా అంటున్నారని చెప్పారు. ఒక ఆడబిడ్డ ఏడిస్తే కూడా ఇంత అన్యాయంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డను అవమానిస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. అధికారంలోకి రాగానే మేయర్, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరినా ప్రజలు తమతోనే ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ విజయంతోనే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని.. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో మాగంటి సునీత ఘన విజయం సాధించబోతున్నారని చెప్పారు.

# వైకాపా ఓ పెద్ద ఫేక్ పార్టీ

(మొదటి తరువాయి)

ప్రజల ప్రయోజనాలకు నష్టం జరుగుతుందని అనుకుంటే ఎంతటి వారినైనా ఢీ కొంటానని స్పష్టం చేశారు. రాయలసీమ ఫ్యాక్షన్‌ను, హైదరాబాద్‌లో మత విద్వేషాలు, నక్సల్స్ సమస్యనూ అణచివేశానని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు. అందుకే నక్సల్స్ అలిపిరిలో తనపై క్లైమోర్‌మైన్స్ పేల్చారని చెప్పుకొచ్చారు. నేరస్తులే రాజకీయ పార్టీ పెట్టి రాజకీయ అండతో నేరాలు చేస్తూ ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కర్నూలులో బస్సు దగ్ధం ఘటన జరిగితే అందులోనూ ఫేక్ ప్రచారాలకు తెరదీశారని ఫైర్ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి ఒడిశాలో బస్సు రిజిస్ట్రేషన్ చేసి హైదరాబాద్ నుంచి బెంగుళూరు మధ్య నడుపుతున్నారని తెలిపారు. ఏపీలో ప్రమాదం జరిగితే దానిపై కూడా ఫేక్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి ఫేక్ వ్యక్తులు దుష్ప్రచారం చేస్తుంటే ప్రతీ రోజూ చెప్పుకోవాలా..? అని ఆగ్రహించారు. వైసీపీకి ఓ పాంప్లెట్ ఉందని... ఓ ఛానల్ కూడా ఉందని... కానీ ఆ వ్యక్తులు బయటకు వచ్చి తమకు ఛానల్ లేదని, పేపర్ లేదని ఫేక్ ప్రచారం చేసుకుంటున్నారని సీఎం చంద్రబాబు ఎద్దేవా చేశారు.వాహనాల రిజిస్ట్రేషన్ల అంశంపైనా కేంద్ర ప్రభుత్వానికి కూడా ఓ లేఖ రాస్తానని చెప్పుకొచ్చారు. పేపర్, ఛానల్ ద్వారా శవరాజకీయాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. మరో ఘటనలో కమ్మ కాపు మధ్య కుల విద్వేషాలు రగిల్చేలా ప్రయత్నాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. వాళ్లు నిద్రలేస్తే చాలు దుష్ప్రచారానికి తెగబడుతూ ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతి రోజూ తమ ప్రభుత్వంపై బురద వేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఇక ఏమాత్రం ఉపేక్షించబోనని... అడుగడుగునా సీసీ కెమెరాలు, ఆధారాలు ఉన్నాయని... అన్నిటినీ బయటపెడతామని హెచ్చరించారు.

# కేటీఆర్‌వి అహంకాపూరిత వ్యాఖ్యలు

(మొదటి తరువాయి)

డిమాండ్ చేశారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఓటుకు ఆరు వేలు ఇచ్చిన సంస్కృతి కేటీఆర్‌దేనని పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అన్నారు. ఇప్పుడు అదే పద్ధతిలో జూబ్లీహిల్స్‌లో ప్రయత్నిస్తున్నారు. కానీ జూబ్లీహిల్స్ ప్రజలు ఆలోచన కలిగినవారు. వారు డబ్బు రాజకీయాలకు లోనుకావు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాదిరిగానే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మా ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వంగా పనిచేస్తోంది. ప్రజలకు న్యాయం చేయాలనే ఆలోచనతోనే పథకాలు అమలు చేస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కి గ్యాస్, నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, కొత్త ఉద్యోగాల కల్పన.. ఇవన్నీ మా నిబద్ధతను ప్రతిబింబిస్తాయని తెలిపారు.అంతేకాకుండా, హైదరాబాద్ అభివృద్ధి కోసం ప్రభుత్వం డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ, రోడ్లు, మౌలిక వసతులపై భారీగా ఖర్చు చేస్తోందని వివరించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయి కాంగ్రెస్‌ను ఎదుర్కోవడానికి ప్రయత్నిస్తున్నాయని మంత్రి ఆరోపించారు. బీజేపీ మూడు అంకెలు దాటని వ్యక్తిని అభ్యర్థిగా పెట్టింది. మీరు బీజేపీకి వేసిన ఓటు బీఆర్ఎస్‌కే వెళ్తుంది, బీఆర్ఎస్‌కి వేసిన ఓటు బీజేపీకే వెళ్తుంది. అందుకే జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించండని ఆయన పిలుపునిచ్చారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

(మొదటి తరువాయి)

పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్ , ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెన్, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫ్రాన్స్ కాన్సులెట్ జనరల్ మార్క్ లామీ బృందం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్‌లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద సభ్యులని సీఎం కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మోద్ మిక్వా, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ 2.0 కు సిద్ధంగా ఉన్నాం

(మొదటి తరువాయి)

దినేశ్ త్రిపాఠీ ఇద్దరూ 1970ల్లో కలిసి చదువుకున్నారు. అప్పట్లో రేవా సైనిక్ స్కూల్లో క్లాస్ 5ఏ తరగతిలో క్లాస్ మేట్స్‌గా ఉన్నారు. ఆ తరువాత ఇద్దరు అంచెలంచెలుగా ఎదుగుతూ సాయుధ దళాల అధిపతులయ్యారు.భారత్‌తో యుద్ధం జరిగే అవకాశం ఉందని ఇటీవల పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈసారి యుద్ధంలో తాము గతంలో కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని కూడా అన్నారు. ఈ నేపథ్యంలో భారత ఆర్మీ ఛీఫ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడికి ప్రతీకారంలో భారత్ మే 6,7 తేదీల్లో ఆపరేషన్ సిందూర్ పేరిట దాడులు చేసి పాక్ పాలక వర్గానికి, అక్కడి ఉగ్రమూకలకు వెన్నులో వణుకు పుట్టించింది.

# నేను తెలంగాణ ప్రజల బాణాన్ని

(మొదటి తరువాయి)

జనాల మధ్య లోతుగా చేరాల్సి ఉందని కవిత తెలిపారు. సింగరేణి సంస్థను కాపాడడంలో మాజీ సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేసిన ఆమె, ఆర్టీసీ విభాగంలో ఉన్న సమస్యలపై విప్లవాత్మక ఆలోచన అవసరమని సూచించారు. సామాజిక తెలంగాణను సాకారం చేయడం మనందరి బాధ్యతని అన్నారు. తెలుగు భాషకు ప్రాచీన హోదా రావడానికి మనం అందరం కృషి చేశాం. కానీ కరీంనగర్ జిల్లాలో రోడ్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ గారు ఈ సమస్యలపై దృష్టి పెట్టాలని వ్యాఖ్యానించారు. పంటనష్టంతో ఇబ్బంది పడుతున్న రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు చనిపోతే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, గురుకుల పాఠశాలల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. రాష్ట్రంలో మైనారిటీ సమస్యలను పట్టించుకోవాలి. మైనారిటీ అభివృద్ధికి కనీసం రూ.2,000 కోట్లు కేటాయించాలి. ఎన్నికలు సమీపించాకే మైనారిటీల గుర్తొచ్చాయా? అని ప్రశ్నించారు. తన రాజకీయ పరిస్థితిపై స్పందిస్తూ కవిత ఇప్పుడు నాకు ఎలాంటి బంధనాలు లేవు.. నేను ఫ్రీ బర్డ్‌ని. పర్యావరణ పరిరక్షణను మా జాగృతి ప్రాధాన్యంగా తీసుకుంటుంది. తెలంగాణలో రాజకీయ శూన్యత నెలకొంది, ప్రజల గొంతుకగా మారబోతున్నాం అని తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గంలో పంటనష్టం జరిగినా, అక్కడి ఎమ్మెల్యేలు స్పందించలేదని విమర్శించారు. రాహుల్ గాంధీ ఇప్పటివరకు కార్మిక చట్టాలపై స్పందించలేదని వ్యాఖ్యానించారు. ఫిరాయింపుల ఎమ్మెల్యేలపై ప్రభుత్వం నిశ్శబ్దంగా వ్యవహరిస్తోందని కవిత పేర్కొన్నారు. తన ఎమ్మెల్సీ పదవీ రాజీనామా అంశంపై మళ్లీ చైర్మన్, స్పీకర్‌లను కలుస్తానని తెలిపారు.

# ఎన్డీఏవి విభజన రాజకీయాలు

(మొదటి తరువాయి)

పట్టించుకోవడం లేదు. విభజన రాజకీయాలు చేస్తున్నారు. అయినప్పటికీ.. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేకపోయారు. అందుకే ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. ఎన్డీయే వాగ్దానాలు చూసి మోసపోవద్దని ఓటర్లకు సూచించారు. బిహార్‌లో డబుల్ ఇంజిన్ సర్కారు లేదని, ప్రతిదీ దిల్లీ నుంచి నియంత్రిస్తారని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఎన్డీయే పాలనలో ప్రైవేటీకరణ పెద్దఎత్తున జరుగుతోందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ కొందరికి అప్పగించారని ఆరోపించారు. అంతకుముందు పట్నా విమానాశ్రయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భాజపా కోటి ఉద్యోగాల హామీపై స్పందిస్తూ.. ఇన్నేళ్ల పాలనలో ఏం చేసిందని ప్రశ్నించారు.

# పాక్‌కు అనుకూలంగా సీఎం వ్యాఖ్యలు

(మొదటి తరువాయి)

సర్జికల్ స్ట్రైక్స్ ఆపరేషన్ సింధూర్‌ను చులకన చేస్తూ భారతీయ సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిపోయిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతూ భారత ఆర్మీని అగౌరవ పరుస్తున్నామనే సోయి లేకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వైపుకు స్టాండ్ తీసుకొని శత్రుదేశం భాషలో మాట్లాడుతూ శత్రువుల మాటలను సిగ్గు లేకుండా వల్లెవేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగబద్ధ హోదాలో ఉండి కూడా నిజానిజాలు తెలియకుండా, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రికి తెలియని విషయం ఏంటంటే.. పాకిస్థాన్ భూభాగంలో దాక్కున్న ఉగ్రవాదులను, వారి స్థావరాలను భారత గైడెడ్ క్షిపణులు విజయవంతంగా మట్టుబెట్టాయని.. 11 ఎయిర్ బేస్‌లను పూర్తిగా ధ్వంసం చేశాయన్నారు. ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తెలుసుకుని మాట్లాడాలని కిషన్ రెడ్డి హితవుపలికారు.

**2025 నవంబర్ 2, ఆదివారం తెలుగు పంచాంగం**




మాసం - పక్షం
కార్తీక మాసం
శుక్ల పక్షం
తిథి
ఏకాదశి: నవంబర్ 1 ఉదయం 9:12 నవంబర్ 2 ఉదయం 7:31 వరకు
ద్వాదశి: నవంబర్ 2 ఉదయం 7:31 నవంబర్ 3 ఉదయం 5:07 వరకు
నక్షత్రం
పూర్వభాద్రపదా: నవంబర్ 1 సాయంత్రం 6:20 నవంబర్ 2 సాయంత్రం 5:03 వరకు
ఉత్తరభాద్రపదా: నవంబర్ 2 సాయంత్రం 5:03 నవంబర్ 3 సాయంత్రం 3:05 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:52 - 5:36
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:36 - 12:22
అమృతకాలం: రాత్రి 8:21 - 10:02
అశుభ సమయాలు
రాహుకాలం: సాయంత్రం 4:15 -5:40వ్రావీ
యమగండం: మధ్యాహ్నం 12:09 -1:37 PM
దుర్ముహూర్తం: ఉదయం 7:42 - 8:30, మధ్యాహ్నం 4:00 - 4:48
వర్జ్యం: మధ్యాహ్నం 2:28 - 4:07

# దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ. 50,000 ఇవ్వాలి: రమేష్

**వనపర్తి నవంబర్ 01(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మెంథా తుఫాన్ వర్షానికి జిల్లాలో దెబ్బతిన్న వరి పత్తి తదితర పంటలకు ఎకరానికి రూ. 50,000 నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గం కార్యదర్శి జే రమేష్ డిమాండ్ చేశారు. వనపర్తి మండలం నర్సింగాయిపల్లి, గోపాల్పేట మండలం తాడిపర్తి గోపాల్పేట పోలికే పాడు లలో దెబ్బతిన్న పంటలను స్థానిక నేతలతో కలిసి పరిశీలించిన అనంతరం పోలికపాడులో మాట్లాడారు. వర్షానికి జిల్లాలో వేలాది ఎకరాల్లో వరి పంట నేలకు ఒరిగి నీళ్లలో పడ్డాయని, పక్వానికి వచ్చిన ఒడ్లు మొలకెత్తి, పక్వం కాని వడ్లు తాలు పోయి రైతుల నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. ఎకరానికి రూ. 40 వేల దాకా పెట్టుబడి పెట్టి 6 కాలం పనిచేశారన్నారు. పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షం రైతుల ఆశలను చిదిమేసిందన్నారు. రెవెన్యూ వ్యవసాయ అధికారులు గ్రామాలలో పర్యటించి ప్రతి రైతు పంట నష్టాన్ని స్పష్టంగా లెక్కించాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు సహాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్లో ముందుగా నాటిన చేలు కోస్తున్నారని, కొందరు నూర్పిడులు కూడా చేశారని,కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో ధాన్యం ఎక్కడ పోసుకోవాలోఅ-ర్థం కాక రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు.



గోపాల్పేట కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం పోసారని కొనుగోలు ప్రారంభించకపోవడంతో మళ్లీ వర్షానికి తడుస్తుందని ఆందోళన చెందుతున్నారన్నారు. తాడిపర్తి లో కేంద్రం తెరవక రైతులు ఇండ్ల ముందే ధాన్యం పోసుకొని ఆరబెడుతున్నారన్నారు. చాలా గ్రామాలలో కొనుగోలు కేంద్రాలకు స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని,పోలికే పాడు కేతేపల్లితో పాటు చాలా గ్రామాల్లో కొనుగోలుకు దాన్యం పోసేందుకు స్థలాలు లేవన్నారు.ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలకు శాశ్వత స్థలాలను కేటాయించాలన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా గత రబీలో సేకరించిన సన్నధాన్యానికి క్వింటాల్ రూ. 500 బోనస్ చెల్లించలేదని, వెంటనే చెల్లించాలన్నారు. ఆలస్యంతో ప్రభుత్వం బోనస్ ఎగవేస్తుందేమోనని ఆందోళన చెందుతున్నారన్నారు. ఖరీఫ్లో సేకరించే ధాన్యానికి కనీస మద్దతు డబ్బుతోపాటు, బోనస్ రూ. 500 కూడా కలిపి చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకుంటే సిపిఐ ఆధ్వర్యంలో బాధితులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. గోపాల్పేట మండల కార్యదర్శి మంకలి శాంతన్న రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా జూబ్లీ హిల్స్ ప్రచారం

**కాంగ్రెస్ ఎస్సి సెల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోతుగంటి అశోక్**



**కడ్తాల్, నవంబర్ 01 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా నవీన్ యాదవ్ కి మద్దతుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షుడు పోతుగంటి అశోక్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎస్సీ సెల్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగగిరి ప్రీతం ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ లోని రెహమత్ నగర్ డివిజన్ కోఆర్డినేటర్గా నియమించడం జరిగిందని నవీన్ యాదవ్ తో కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రెహమత్ నగర్ మరియు కృష్ణానగర్ లో ప్రచారం నిర్వహించినట్లు అశోక్ తెలిపారు. బస్తీలలో అనునిత్యం పేద ప్రజలకు అండగా ఉంటూ పిలిస్తే పలికే యువ నాయకుడు, విద్యావంతుడు నవీన్ యాదవ్ గెలుపు కొరకు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో సంక్షేమ పథకాలు అమలవుతున్న తీరును ప్రజలకు వివరిస్తూ నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పోతుగంటి అశోక్ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఈర్లపల్లి జగన్ , వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మరియు రాష్ట్ర ఎస్సీ సెల్ జెయింట్ కన్వీనర్ ప్రభాకర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం స్మశాన వాటికలో వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు

**స్తంభాల పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**

**అల్విన్ కాలనీ, నవంబర్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ముస్లిం స్మశాన వాటికలో వీధి దీపాల కోసం ఏర్పాటు చేస్తున్న ఇరవై సిమెంట్ స్తంభాల పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రజల భద్రత, సౌకర్యం కోసం డార్క్ స్పాట్లను గుర్తించి వీధిలైట్లు ఏర్పాటు చేస్తున్నాం. గ్రేవ్ యార్డ్‌లో త్వరలో లైట్లు అమర్చి వెలుగులు విరజిమ్మేలా చర్యలు తీసుకుంటాం. దీని ద్వారా అసాంఘిక కార్యకలాపాలు కూడా అడ్డుకట్ట పడతాయి" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రేవ్ యార్డ్ జనరల్ సెక్రటరీ షౌకత్ అలీ మున్నా, చిన్న ఖాజా, ఖాజా మియా, షేక్ గౌస్, ఫిరోజ్, మహమ్మద్ గౌస్, ఖలీమ్, మహేష్, రాజు గౌడ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా అడ్వకేట్ మస్తాన్ రావు శతజయంతి ఉత్సవాలు

**ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామన్న కుటుంబ సభ్యులు**



**తుక్కుగూడ, నవంబర్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హైదరాబాద్‌లో గుంటూరు జిల్లా కోర్టు ప్రముఖ న్యాయవాది, మానవతావాది, పేదల పెన్నిధిగా పేరుగాంచిన దివంగత అడ్వకేట్ పొన్నెకంటి మస్తాన్ రావు శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన కీర్తిశేషులు రామకృష్ణ ప్రసాద్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మస్తాన్ రావు కుమారులు విజయ గోపాల్, మురలీధర్, సుబ్బారావు, అప్పారావు, మల్లికార్జున రావు, కుమార్తె శ్రీ పద్మ మాణిక్యం, మనవాళ్లు, మనవరాళ్లు తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ "మస్తాన్ రావు ఆశయాలు న్యాయవాద వృత్తిలో మానవతా విలువలకు ప్రతినిధిగా నిలిచాయి. ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకొని ఎందరో జూనియర్ అడ్వకేట్‌లు ముందుకు సాగాలి" అని పేర్కొన్నారు.కుటుంబ సభ్యులు మస్తాన్ రావు సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించేందుకు తమ కృషిని అంకితం చేస్తామని తెలిపారు.

## ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

**మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకల్లో సేవా కార్యక్రమాలు**



**మనోహరాబాద్, నవంబర్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని స్థానిక చర్చి వద్ద బోరు మోటారు ప్రారంభించారు. అలాగే పాలాట, లింగారెడ్డిపేట గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు.ఈ సేవా కార్యక్రమాల్లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, నవీన్ ముదిరాజ్, శశిభూషణ్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు జావిద్ పాష,నాయకులు ధర్మేందర్, శ్రీనివాస్ ముదిరాజ్, గణేష్ గౌడ్, నరేన్ రెడ్డి, శంకర్, నవీన్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలానికి చెందిన వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, కార్యకర్తలు కూడా హాజరయ్యారు.



## కేటీఆర్ ర్యాలీ, రోడ్ షో విజయవంతానికి కలిసికట్టుగా కృషి చేద్దాం

**-ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**
**-కేటీఆర్ రోడ్ షో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం**



**సోమాజిగూడ, నవంబర్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఈనెల 4న సోమాజిగూడ డివిజన్‌లో నిర్వహించనున్న కేటీఆర్ ర్యాలీ, రోడ్ షోలను ఘనవిగా నిర్వహించేందుకు కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమాజిగూడ డివిజన్, భూత్ స్థాయి నాయకులతో జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సమావేశంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు మహేష్ యాదవ్, శేఖర్, ప్రభుదాస్, దేవేందర్ రెడ్డి, నాయకులు అప్పు ఖాన్, డివిజన్ నాయకులు, భూత్ స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు.సభలో ర్యాలీ ఏర్పాట్లు, ప్రజల సమీకరణ, ప్రచార వ్యూహాలు, భద్రతా ఏర్పాట్లపై చర్చ జరిగింది. నాయకులంతా సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తీర్మానించారు.

## విద్యుత్ శాఖ కార్యాలయాన్ని ముట్టడించిన హిజ్రాలు



**షాద్‌నగర్, నవంబర్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్‌నగర్‌లోని సీఎస్కే వెంచర్‌లో మూడు రోజులుగా విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో హిజ్రాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరించాలంటూ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వినోద్ కార్యాలయాన్ని ముట్టడి చేసి ఆందోళన చేపట్టారు. 'కరెంటు ఎందుకు కట్ చేశారు?" అంటూ అధికారులపై హిజ్రాలు తీవ్రంగా ప్రశ్నించారు. శాపనార్థాలు పెట్టారు. కాలనీవాసులు మాట్లాడుతూ "సీఎస్కే వెంచర్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఈ సమస్య తలెత్తింది" అని ఆరోపించారు.ఈ ఘటనతో విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద కొంతకాలం ఉద్రిక్తత నెలకొంది. అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

## విద్యార్థిని ఆత్మహత్యాయత్నంకు కారకులైన ఉపాధ్యాయులను విధుల నుంచి తొలగించాలి

- బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ.



**దేవరకొండ నవంబర్ 01. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
ఆర్ సి ఓ ను వెంటనే సస్పెండ్ చేయాలి బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు.శనివారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డేటల్ తాగి ఆత్మహత్య చేసుకున్న గిరిజన బాలికల గురుకుల పాఠశాల తిరుమలగిరి(సాగర్) మండలం జివి చెట్టు తండాకు చెందిన 10వ తరగతి విద్యార్థిని మాధవి ని బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,విద్యార్థిని ఆత్మహత్యాయత్నంకు కారకులైన ఉపాధ్యాయులను వీధుల నుంచి తొలగించాలి వారు డిమాండ్ చేశారు.ఆర్ సి ఓ పరివేక్షణ లేకపోవడం వలన ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని వారి ఆరోపించారు. తక్షణమే ఆర్ సి ఓ ను, ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో విద్యార్థులను పొట్టన బెట్టుకుంటున్న ముఖ్యమంత్రి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తెలంగాణలో విద్యా శాఖకు మంత్రి లేరు అని అన్నారు.రాష్ట్రంలో గురుకుల విద్యావ్యవస్థ కుప్పకూలింది అని అన్నారు.కేసీఆర్ హయాంలో గురుకుల విద్యావ్యవస్థ ఆదర్శంగా నిలిచింది అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నేనావత్ నాగార్జున,యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పొట్ట మధు, జమీర్ బాబా,తదితరులు ఉన్నారు.

## బాదిత కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ఆర్థిక సాయం





**కడ్తాల్, నవంబర్ 1 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: కడ్తాల్ మండలంలోని ఎక్వాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మాదాపూర్ గ్రామానికి చెందిన బొజ్జ ఎల్లమ్మ శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ఎల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎల్లమ్మ మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. తదుపరి ఎల్లమ్మ కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 5వేలు ఆర్థిక సహాయం అందించగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు జెనిగల మహేష్ యాదవ్ రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు. ఎక్వయిపల్లి బి ఆర్ ఎస్ . నాయకులు రూ. 5వేలు అందించారు. కడ్తాల్ మండల కేంద్రానికి బీఆర్ఎస్ నాయకులు పోతుగళ్ళ మహేష్ శుక్రవారం హార్ట్ ఎటాక్ తో మృతి చెందారు. మహేష్ కుటుంబాన్ని పరామర్శించి ట్రస్టు ద్వారా రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ వీరయ్య, సేవ్య నాయక్, వెంకటయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ సర్పంచ్ వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ ముత్యాలు, నాయకులు బిక్షపతి, పాండు, మహేష్, కిష్టయ్య, రాకేష్, రాజేష్, నవీన్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డీఈఓకు వినతి



**కడ్తాల్, నవంబర్ 1 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉపాధ్యాయులకు జీవో 190 ప్రకారం ఉన్న డ్యూపిటేషన్ ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం రంగారెడ్డి జిల్లా విద్యాధికారికి సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్బంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డు పొందిన వారికి సర్టిఫికెట్లు అందించాలని, జిల్లాలోని కొన్ని పాఠశాలలలో అడ్జెస్మెంట్ అమలు చేయాలని వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటప్ప, కడ్తాల్ మండల అధ్యక్షులు జంగయ్య, సంఘము నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు ను పరామర్శించిన ఎమ్మెల్యే



**కడ్తాల్, నవంబర్ 01 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం హైదరాబాద్ లోని వారి స్వగృహానికి వెళ్లి సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హరీష్ రావు తోపాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

## ఎబివిపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ బస్టాండ్ ఎదుట ధర్నా.



**దేవరకొండ నవంబర్ 01. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
ఏబీవీపీ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్నటువంటి పలు కళాశాలల విద్యార్థులతో భారీ ర్యాలీ మరియు బస్టాండ్ ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బ్రతుకులు మారడం లేదని గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని . పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువు కోసం సంజీవని లాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అని గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ.8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రీయింబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఇవ్వకుండా ఫీజు రీయింబర్స్ విడుదల చేయకుండా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టే కుట్ర చేస్తుంది,పేద విద్యార్థులపై ప్రభుత్వ కుట్రలు ఆపి వెంటనే పెండింగ్లో ఉన్న 8500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలనీ ఏబివిపి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి యలమల హేమ సుందర్, పగిళ్ల విక్రం, ముడియ శంకర్, ఐత రాజు కొండల్, భూష రాజు రాకేష్, అరవింద, చందు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలకై ఎస్ఎఫ్ఐ భిక్షాటన

-స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేసేంతవరకు పోరాడుతాం.
- ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ .



**దేవరకొండ నవంబర్ 01.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ మెంట్ విడుదల చేయాలని పట్టణంలో భిక్షాటన నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో 8 150 కోట్ల స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్మెంటు విడుదల చేయకపోవడంతో ఎస్సీ ఎస్టీ, బీసీ పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అని చెప్పి ప్రజాపాలనంటూనే పేద మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్షిప్ల ఫీజు నెంబర్స్ మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. విద్యార్థులు ఉన్నత చదువులకు పోవాలంటే స్కాలర్షిష్ ఫీజు రీయింబర్స్ మెంట్ రాకపోవడంతో కళాశాల యజమాన్యాలు విద్యార్థులకు టీసీలు, సర్టిఫికెట్ ,మెమోలు ఇవ్వడానికే ఫీజు కడితేనే సర్టిఫికెట్లను ఇస్తామంటూ విద్యార్థులను నిబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో విపరీతమైన వర్షాలతో పంటలు చేతికి రాక ఒకపక్క రైతులు అనేక ఇబ్బందులు పడుతుంటే పుండు మీద కారం చల్లినట్టు ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల తల్లిదండ్రులను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద మధ్యతరగతి విద్యార్థుల పక్షాన ఆలోచించి బకాయిలో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు చదువులు ముందుకు పోవడం కోసం ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు నవంబర్ 3 నుంచి కళాశాలలో నిరవధికంగా బంద్ చేస్తామంటూ సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని దీనివల్ల పేద మధ్యతరగతి చదువుల పైన భారంపడే విధంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రిగా ఉండి విద్యావస్థను నిర్వీర్యం చేస్తూ కనీసం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల పై జాప్యం చేయడం దుర్మార్గం అన్నారు. భవిష్యత్తులో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుంటే విద్యార్థులందరినీ కూడగట్టి బలమైన సమరశీల పోరాటాలకు విద్యార్థిలో సిద్ధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గుండాల మల్లేష్,రసమళ్ళ సింహాద్రి,నేతళ్ళ జయరాం,బోనుగుంట్ల రాజేష్,రవి, మునేష్ పి. రాము,పి.నితిన్,షేక్ సోహిల్,ఏటేలా అనిల్,సిహెచ్,చరణ్, కుంటి గుర్ల మహేష్,పగడాల లక్ష్మణ్, అర్జున్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 42% శాతం బిసి రిజర్వేషన్లపై శాశ్వత పరిష్కారం చూపాలి.

సామాజికవేత్త బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్.



**దేవరకొండ నవంబర్ 01.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం వీటి నగర్ మాల్ గోల్కొండ విలేజ్ కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సుమారు 1000 మంది బీసీ సంఘం సభ్యులతో కలిసి శాంతియుతంగా భారీ ర్యాలీని బీసీలలో ఉన్నటువంటి అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. వీటికి మద్దతుగా ఎస్సీ, ఎస్టీ మైనారిటీ కుల సంఘ నాయకులు మద్దతు తెలిపారు ఈ సందర్భంగాసామాజిక వేత్త , బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి ఆర్డినెన్స్ జీవో చట్టసభల్లో తీర్మానం జరిపి,గవర్నర్ కేంద్రంలో ఉన్నటువంటి రాష్ట్రపతికి బిల్లు పంపగా పెండింగ్ లో ఉంచి ఎన్నికలు జరపకుండా బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలు జరిపించాలని కోరారు కేంద్ర ప్రభుత్వం తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్లను కల్పించే విషయంలో శాశ్వతమైనటువంటి పరిష్కారాన్ని చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్ సంగిభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల ఆర్మీ శ్రీను , చింతపల్లి మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులుపూల యాదయ్య, జోరిగే రామకృష్ణ, మేదర సంఘం ప్రచార కార్యదర్శి, రెడ్డి కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కాశగోని వెంకటయ్య, రెడ్డి యాదయ్య , జెసి లక్ష్మణ్ సాగర్, ముడిగ మల్లేశ్, అంగిరేకుల శ్రీకాంత్, అంగిరేకుల జగదీష్, దామెర శాంసన్ , అంకం శీను, చిట్టిపోలు వెంకటేష్ , సురికి జంగయ్య, గానాగోని అశోక్ , గడ్డం ఆంజనేయులు, అజీమ్ పాషా , రావిరాల సీనయ్య ,గుర్రం రాజు , కర్నాటి గణేష్, దువ్వ శ్రీనివాస్, మునగపాటి పురుషోత్తం, పున్న నరసింహా, అంకం చంద్రశేఖర్, రవి కూల్ డ్రింక్ , ఆర్కపెల్లి సాయిప్రసాద్ , కుకుడాల వినీత్, ఉడుతల వెంకటేష్, మదారం శివాజీ , లగోని శివకృష్ణ , అండెకా నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## సదరం శిబిరాన్ని పారదర్శకంగా నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య



**మంచిర్యాల, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దివ్యాంగుల ధ్రువపత్రాల సదరం శిబిరాన్ని పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య సూచించారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో శిబిరాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, ఆర్ఎంఓ డా. సుధీర్‌తో కలిసి సందర్శించారు. ఈ నెల 1, 3, 4, 6, 7, 10 -14 తేదీల్లో లోకో మోటార్/ఆర్థో, 17-18 తేదీల్లో వినికిడి లోపం పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి రోజు 75 మందికి వైద్య పరీక్షలు ఉంటాయని, అర్హులైన అభ్యర్థులు సంబంధిత పత్రాలతో హాజరుకావాలని సూచించారు.కార్యక్రమంలో వైద్య అధికారులు డా. రాజేష్, డిపిఎం అన్నాజీ, ఎపిఎం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్‌కు తల్లిదండ్రుల ప్రశంసలు

### కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్య, ఉపాధ్యాయుల పనితీరు భేష్



**ఆరుట్ల, నవంబర్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రీ ప్రైమరీ విభాగంలో ఈరోజు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. విద్యా ప్రమాణాలు, వసతులు, ఉపాధ్యాయుల పనితీరుపై తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. "మా పిల్లలు ఈ పాఠశాలలో చదవడం మా అదృష్టం%ొ% అన్ని విధాలుగా సంతృప్తికరం%ొ% ఉపాధ్యాయుల పనితీరు భేష్" అంటూ పలువురు అభిప్రాయపడ్డారు. సమావేశంలో ఎస్డీఎఫ్ సభ్యురాలు పద్మజ షా మాట్లాడుతూ "నాణ్యమైన విద్య అందించడంలో, ఉపాధ్యాయుల ఎంపికలో, ఆట వస్తువుల ఏర్పాటులో, పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా పాఠశాల ముందంజలో ఉంది. తల్లిదండ్రుల సహకారం అదే స్థాయిలో ఉండటం ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోహన్ గౌడ్, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ జహీర్, ఏఎస్డీఎంసీ కమిటీ సభ్యులు కంబాలపల్లి బాస్కర్, నూకం రాజు ముదిరాజ్ పారిజాత, లాలగారి జంగయ్య, చిందం శ్రీశైలం, ఉపాధ్యాయులు దివ్య, ప్రణతి, ప్రియాంక, వైష్ణవి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఆరోగ్య కేంద్రం పరిశీలించిన కలెక్టర్

- రైతులకు సూచనలు, వైద్య సేవలపై ఆదేశాలు





**సిద్దిపేట, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సందర్శించి కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు 3 లారీలలో 1106 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు సెంటర్ సిబ్బంది వివరించారు. మిల్లర్ ట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేసి, డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిసిఎస్‌ఓకు ఫోన్ ద్వారా ఆదేశించారు. రైతులు తేమశాతం వచ్చేవరకు ధాన్యాన్ని పోలాల వద్ద ఆరబోసి, సాయంత్రం కుప్పలు చేసి టార్పాలిన్ కవర్లు కప్పితే అకాల వర్షాల నుంచి రక్షణ కలుగుతుందని సూచించారు. ఈ రోజు 12 మంది రైతుల ధాన్యం తేమ వచ్చిందని, క్లీనింగ్ చేసి గన్నీలలో నింపి రాత్రి వరకు లోడ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. సెంటర్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం నంగునూర్ మండలం ముండ్రాయి గ్రామంలోని ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. తేమశాతం వచ్చిన వెంటనే క్లీనింగ్ చేసి, గన్నీలలో నింపి లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ**
సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. నర్సింగ్ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ అకడమిక్ మూల్యాంకనం ప్రకారం శిక్షణ తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా శిక్షణ పొందాలని సూచించారు. అటెండెన్స్, ఓపీ రిజిస్టర్‌ను వెరిఫై చేసి, ఫీల్డ్ ఆఫీసర్లు రోజు అటెండర్ రిజిస్టర్‌లో సంతకం పెట్టాకే ఫీల్డ్‌కు వెళ్లాలని మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశించారు. స్టాఫ్, మౌలిక వసతుల కొరత ఉంటే డీఎం అండ్ ఎచ్ఓను సంప్రదించాలని, సమయపాలన పాటించాలని, మెడిసిన్, పరికరాలు అందుబాటులో ఉంచుకుని ప్రజలకు ఓపికగా వైద్యం చేయాలని సూచించారు. విధులు సక్రమంగా నిర్వహించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పంట నష్టపోయిన రైతుల కన్నీటి గోడును పట్టించుకోండి

-ఎకరాకు రూ.40 వేల నష్టపరిహారం ఇవ్వాలి
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**చొప్పదండి, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తుఫాన్, అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం బీజేపీ ఆధ్వర్యంలో చొప్పదండి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన ఆందోళన నిర్వహించి, వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "కరీంనగర్ జిల్లాలో లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. వరిలో ఎకరాకు రూ. 40 వేల పెట్టుబడి వస్తోంది. అందుకే రైతులకు అదే మేరకు నష్టపరిహారం ఇవ్వాలి. తడిసిన పంట ఏ స్థితిలో ఉన్నా కొనుగోలు చేయాలి. తాలు, తేమ, తరుగు పేరిట రైతులను వేధించకుండా పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలి" అని పేర్కొన్నారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి వరద ప్రాంతాల్లో పర్యటించి ఎకరాకు రూ. 10 వేల పరిహారం ప్రకటించినా, ఇప్పటివరకు ఆ సహాయం అందలేదని విమర్శించారు. గత 23 నెలల్లో పంట నష్టంపై ప్రభుత్వం ఇచ్చిన సహాయంపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభా మాట్లాడుతూ "హుస్నాబాదులో తారమ్మకు ఇచ్చిన పరిహారం మాదిరిగానే ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వాలి" అని కోరారు. కార్యక్రమంలో బత్తుల లక్ష్మీనారాయణ, చేపూరి సత్యనారాయణ, చిల్ల శ్రవణ్ కుమార్, మోగిలి మహేశ్, బత్తిని ప్రశాంత్, మావురపు సుదర్శన్ రెడ్డి, బొడిగె శోభా, బొడిగె ఆదిత్యా, దుస రాజు, గాండ్ల వేణు, జాగిరి రాజేందర్, అనుమాండ్ల కోటేష్, తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర మాగంటి గోపన్నది..

షేక్ పేట డివిజన్ లోనీ అంబేద్కర్ నగర్‌లో ఇంటింటి ప్రచారం...



**షేక్ పెట్, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా శనివారం నియోజకవర్గ పరిధిలోని షేక్ పేట డివిజన్ అంబేద్కర్ నగర్, బాలాజీ నగర్ కాలనిలో జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపినాథ్, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా తో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ నెలలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తేనే 6 గ్యారంటీలు 420 హామీలు అమలు అవుతాయనీ, ఉప ఎన్నికల్లో మాగంటి సునీత ను గెలిపించుకునే బాధ్యత మనందరిదనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

రెహమత్ నగర్ డివిజన్‌లో ప్రచార కార్యక్రమం



**రెహమత్ నగర్, నవంబర్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశానుసారం రెహమత్ నగర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో యాచారం మండల మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ భూపతిగళ్ళ మహిపాల్, మూడేడ్ల వెంకట్ రెడ్డి పాల్గొని హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అభ్యర్థి ఆశయాలు, పార్టీ విధానాలు, ప్రజల అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబాటును వివరించారు.

## మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా పంపిణీ



**తుర్క యాంజాల్, నవంబర్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తుర్క యాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ గ్రామంలో గల రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన సుమారు 200 మంది మైనారిటీ మహిళలకు ఈ మిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఆత్మనిర్భరతకు దోహదపడేలా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.

## సేంద్రియ గ్రామీణ ఉత్పత్తులకు ప్రోత్సాహం

- హనుమకొండలో జాతీయ రైతుల సంత ప్రారంభం
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ స్నేహ శబరీష్ చేతుల మీదుగా ప్రారంభం



**హనుమకొండ, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో, సేంద్రియ వ్యవసాయం, చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నాడు పబ్లిక్ గార్డెన్స్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ కళ వేదికలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌తో కలిసి జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "సేంద్రియ ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గ్రామీణ రైతులు తయారు చేసే ఆహార పదార్థాలు మోడరన్ ఫుడ్ కంటే మెరుగైనవి. ఈ సంత ద్వారా రైతులకు కొత్త మార్కెట్ అవకాశాలు లభిస్తాయి. వినియోగదారులు నేరుగా రైతుల వద్ద నుండే నాణ్యమైన ఉత్పత్తులను పొందగలుగుతారు" అని తెలిపారు. తరువాత, ఎమ్మెల్యే మరియు కలెక్టర్ సంతలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించారు. రైతులు, చేనేత కార్మికులు, గిరిజన కళాకారులతో ప్రత్యక్షంగా మమేకమై, వారి ఉత్పత్తుల ప్రత్యేకతలు, ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి తెలుసుకున్నారు. ప్రదర్శించిన సేంద్రియ పంటలు, చేనేత వస్త్రాలు, గిరిజన హస్తకళా ఉత్పత్తులను అభినందించారు.

## బేటీ బచావో బేటీ పడావోపై అవగాహన

హుజురాబాద్ మున్సిపల్ ఆఫీస్‌లో కార్యక్రమం



**హుజురాబాద్, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
**బేటీ బచావో బేటీ పడావో** పథకంలో భాగంగా హుజురాబాద్ మున్సిపల్ ఆఫీస్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాడే వాకాజీ, "ఆడ మగ మధ్య లింగ భేదాలు లేకుండా, గర్భస్థ శిశు మరణాలు తగ్గించేందుకు అవగాహన పెంచాలి" అని సూచించారు. కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్ఓ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల హక్కులను విస్మరిస్తున్న ప్రభుత్వం

-స్కాలర్‌షిప్, రీయింబర్స్మెంట్‌లపై ఎస్ఎఫ్ఐ భిక్షాటన నిరసన



**కరీంనగర్, నవంబర్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ మంకమ్మతోటలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భిక్షాటన నిరసన చేపట్టారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ "ఎన్నికలపై శ్రద్ధ చూపుతున్న ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను విస్మరిస్తోంది. పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు రోడ్లపై పడుతోంది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తక్షణమే బకాయిలు విడుదల చేయాలి, లేకపోతే నవంబర్ 4న మంత్రుల ఇళ్లను ముట్టడిస్తాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంపెల్లి అరవింద్, ఆసంపల్లి వినయ్ సాగర్, దుర్గం భోగేష్, గట్టు ఆకాష్, రాకేష్, సందేశ్, సన్నీత్, సంతోష్, రామ్ చరణ్, దుర్గా, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రచార వేగం


మాగంటి సునీతతో కలిసి ప్రచారంలో పాల్గొన్న మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి



**వెంగళరావు నగర్ , నవంబర్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా వెంగళరావు నగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ కుమార్తెలతో కలిసి బీఆర్ఎస్ నేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం, వెంగళరావు నగర్ డివిజన్ పోలింగ్ బూత్‌లకు ఇంచార్జులుగా నియమితులైన ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల నాయకులతో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సమావేశమై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ "జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మాగంటి సునీత ఘన విజయం సాధించేందుకు నాయకులు సమన్వయంతో, కొత్త ఆలోచనలతో పనిచేయాలి" అని సూచించారు.

# అరుట్ల బుగ్గ జాతర ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

కార్తీక స్నాన ఉత్సవానికి ఏర్పాట్లు ప్రారంభం



**ఆరుట్ల, నవంబర్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆరుట్ల గ్రామంలో నవంబర్ 5 నుండి 20 వరకు నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి కార్తీక స్నాన ఉత్సవానికి సంబంధించిన ప్రత్యేక ఆహ్వాన పత్రికను శనివారం ఉదయం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆవిష్కరించారు. దక్షిణ కాశీగా పేరొందిన ఈ క్షేత్రంలో జరిగే జాతరకు భక్తుల రాకపోకలతో గ్రామం సందడిగా మారనుంది. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి, మాజీ సర్పంచులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, యాదయ్య, చంద్రయ్య, వెదిరె సికిందర్ రెడ్డి, నీలం భాను బాబు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి నష్టపోయిన రైతులను యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలి

## తడిసిన ధాన్యం ఏ స్థితిలో ఉన్నా వెంటనే కొనుగోలు చేయాలి

**కొత్తపల్లి, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని, ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ కొత్తపల్లి మండల అధ్యక్షుడు కుంట తిరుపతి డిమాండ్ చేశారు. శనివారం నాడు కొత్తపల్లి తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులను ఆదుకోవాలని ఆందోళన నిర్వహించి, ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మెంథా తుపాను రైతులకు కన్నీరు మిగిల్చింది. చేతికి వచ్చిన పంట పూర్తిగా దెబ్బతింది. పంట పొలాలు నీటిలో మునిగిపోయాయి. వడ్ల కుప్పలు వరద తాకిడికి కొట్టుకుపోయాయి. ధాన్యం తడిసిపోవడం, పంటలు నేలరాలిపోవడం, రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఆరుగాలం



శ్రమించి కోతకు సిద్ధమైన పంట నీటిపాలైందని, రైతుల కష్టం వృథా అయిందని" పేర్కొన్నారు. యూరియా, విత్తనాల కొరత, రైతు భరోసా ఆలస్యం వంటి సమస్యలతో ఇప్పటికే ఇబ్బంది పడుతున్న రైతులు, తుఫాను దెబ్బతో మరింత బాధకు గురయ్యారని తెలిపారు. "పంట ఏ స్థితిలో ఉన్నా వెంటనే కొనుగోలు చేయాలి. తాలూ, తరుగు, తేమ పేరిట రైతులను వేధించకుండా, మానవతా దృక్పథంతో ఆదుకోవాలి" అని ప్రభుత్వాన్ని కోరారు. కొనుగోలు కేంద్రాలకు పంట తీసుకురావడంలో అధికారులు సహకరించకపోవడం, కొనుగోలు ప్రక్రియలో అలసత్వం ఉండటం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. "గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరు మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతాంగాన్ని నిర్లక్ష్యం చేస్తోంది" అని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి జోన్ అధ్యక్షులు ముత్తునూరి హరీష్ రావు, సీనియర్ నాయకులు వాసాల రమేష్, జుట్టవేణి రేణు, కడార్ల రతన్ కుమార్, కోమటిరెడ్డి అంజనీ కుమార్, వేముల అనిల్ కుమార్, కొప్పుల హరిప్రసాద్, ఇల్లందుల ఆనంద్, మెరుగు మల్లేశం, చంద్రశేఖర్, సంపత్ చారి తదితరులు పాల్గొన్నారు.

# జల్‌పల్లిలో ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రారంభం

74 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ప్రక్రియ కొనసాగుతోంది



**సరూర్‌నగర్, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ఆర్‌డిఓ కందుకూరు సూచనలతో జల్‌పల్లి పురపాలక సంఘ కార్యాలయంలో ఓటరు జాబితా మ్యాపింగ్ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ బి. వెంకట్రాం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జల్‌పల్లి పరిధిలోని 316 నుంచి 409 వరకు ం మొత్తం 74 పోలింగ్ స్టేషన్ల మ్యాపింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. వెంకట్రాం మ్యాపింగ్ విధానంపై అవగాహన కల్పిస్తూ, ఈ రోజు సాయంత్రం 5 గంటలలోపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎలక్షన్ డిటి తజొద్దీన్, మేనేజర్లు అర్షద్ అహ్మద్, వినయ్ కుమార్, సూపర్వైజర్లు, బిఎల్ ఓలు, వార్డ్ అధికారులు పాల్గొన్నారు.

# 2047 నాటికి భారత్ విశ్వ గురువు కావాలి

-లీడ్ ఇండియా అధ్యక్షుడు బుర్ర మధుసూదన్ రెడ్డి




**కరీంనగర్, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
"శతాబ్ది స్వాతంత్ర్య దినోత్సవానికి భారత్ విశ్వ గురువుగా ఎదగాలంటే నేటి విద్యార్థులు నైపుణ్య విద్య, వ్యక్తిత్వ వికాసం సాధించాలి" అని లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ అధ్యక్షుడు, రచయిత బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. నాగేశ్వరీ డిగ్రీ పీజీ కాలేజీలో లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన "ట్రైనింగ్ ఫర్ ట్రైనర్స్" కార్యక్రమ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, "జీతం మాత్రమే జీవితం కాదు, విలువలతో జీవితం గడపాలి. సంభాషణ సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు, జట్టు స్ఫూర్తి వంటి గుణాలు పెంపొందించాలి" అని సూచించారు. లీడ్ సలహాదారు లయన్ సింగమ రాజు, మాస్టర్ ట్రైనర్స్ శ్రీనివాసాచారి, శ్రీనివాస్‌లు శిక్షణ ఇచ్చారు. పలువురు యువత శిక్షణ పొందారు.

# జూబ్లీహిల్స్ బైఎలక్షన్ ప్రచారంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**జూబ్లీహిల్స్, నవంబర్1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**



జూబ్లీహిల్స్ బైఎలక్షన్ సందర్భంగా కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారు ఈరోజు ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఆయన కృషి చేశారు. కృష్ణానగర్, యూసుఫ్‌గూడ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారితో పాటు కౌన్సిలర్ జానీ, టిల్లు రమేష్, యూసుఫ్, మజీద్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు రమేష్ కూడా ప్రచార కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం నాయకులు సమష్టిగా ప్రచారం నిర్వహించారు.

# జూబ్లీహిల్స్ అభ్యర్థి గెలుపు కోసం గడపగడపకు ప్రచారం

ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నందిగామ నర్సింహా నేతృత్వంలో ప్రచార కార్యక్రమం



**మహేశ్వరం, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నందిగామ నర్సింహా ఎర్రగడ్డ డివిజన్ కోఆర్డినేటర్‌గా గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చేపట్టారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రతి ఇంటికి, ప్రతి దుకాణానికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ, హస్తం గుర్తుకు ఓటు వేయాలని, నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలి



**రంగారెడ్డి, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని, షెడ్యూల్ 9ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 24 గంటల ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ధనుంజయనాయుడు, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య, మేడ్చల్ జిల్లా కార్యదర్శి దశరథ, ప్రమీన, కృష్ణ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసుల సేవా సంస్థకు గిన్నిస్ రికార్డు

-వ్యవస్థాపకుడు వూట్కూరి శ్రీనివాస్ రెడ్డికి స్వగ్రామంలో ఘనస్వాగతం



**జగిత్యాల, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శ్రీనివాసుల సేవా సంస్థకు గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు లభించిన సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వూట్కూరి శ్రీనివాస్ రెడ్డికి స్వగ్రామం కొడిమ్యాల మండల కేంద్రంలో ఘనస్వాగతం పలికారు. లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో రికార్డును స్వామివారి సన్నిధిలో ఉంచి ప్రధాన అర్చకులు నాగరాజు రమేష్ పూజలు నిర్వహించారు. అనంతరం వేద ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో సౌదం సందీప్ ఎస్ఐ, పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొని శ్రీనివాస్ రెడ్డిని సన్మానించారు.

# బిఆర్ ఎస్ నాయకుడు మహేష్ మృతి



**కద్తాల్, నవంబర్ 01 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
కద్తాల్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ ఎస్ నాయకుడు పోతుగళ్ల మహేష్ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. శనివారం సీఐ గంగాధర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహేష్ (27) అనే యువకుడు కడుపునొప్పితో బాధపడుతూ కద్తాల్ పట్టణంలో కిందపడిపోయాడు. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం పట్టణంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరిశీలించగా మెరుగైన చికిత్స కోసం తుక్కుగూడ ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని తండ్రి పెంటయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. మహేష్ గుండెపోటుతో మృతి చెందవచ్చని ఫిర్యాదులో పేర్కొన్నట్లు సీఐ గంగాధర్ తెలిపారు.

# పేదల సొంతింటి కలను నెరవేర్చుతాం: కిచ్చెన్న లక్ష్మారెడ్డి



**తుక్కుగూడ, సెప్టెంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహేశ్వరం నియోజకవర్గంలో ఇళ్లు లేని నిరుపేదలందరికీ పక్కా ఇళ్లు కల్పిస్తామని కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి అందిస్తున్నామని పేర్కొన్నారు. "సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతీ పేదవాడికి ఇళ్లు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం కల్పిస్తూ అండగా నిలుస్తున్నాం. ప్రజాపాలనలో అందరికీ ఇళ్లు, రేషన్, విద్య, ఆరోగ్యం ఉచితంగా అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తోంది" అని అన్నారు. త్వరలో ఎన్టీఆర్ నగర్ వాసులకు డబుల్ బెడ్ రూమ్స్ మంజూరు చేసి మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి గృహప్రవేశం చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి ఎస్సీ కాలనీ కష్టాలు ఎవరికీ వినిపించవా?

**మురికినీటిలో మునిగిన ఇండ్లు, పంట పొలాలు**
**బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ఆవేదన**



**హుస్నాబాద్, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎల్కతుర్తి ఎస్సీ కాలనీ మూడు రోజులుగా మురికినీటిలో మునిగిపోయి ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీని సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, "అభివృద్ధి పోస్టర్లు కాదు, నేలమీద సమస్యలు చూడండి" అంటూ మండిపడ్డారు. ఎన్‌హెచ్-563 పనుల పేరుతో మురికినీటి కాలువలు మూసేయడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. "ఓటు అడిగేటప్పుడు ఇల్లు గుర్తుకొస్తుంది, ఇప్పుడు ఆ ఇండ్లు నీటిలో మునిగితే ఎవ్వరూ కనిపించరా?" అని ప్రశ్నించారు. కాలనీ వాసుల గోడును విన్న అనంతరం ఎంపీడీవో విజయ్ కుమార్‌కు ఫోన్ చేసి, ఎన్‌హెచ్ ప్రాజెక్ట్ మేనేజర్‌కు కాలువ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకునేలా చేశారు. "ఇది మాట కాదు, బాధ్యత" అని స్పష్టం చేశారు.కార్యక్రమంలో బీజేపీ నేతలు కంచర్ల శంకరయ్య, జనగాని కిష్టయ్య, అల్లి కుమార్, మంతుర్తి తిరుపతి యాదవ్, గొర్రెల కాపరుల కన్వీనర్ వెంకటేశ్, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుఫాన్ -అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి

**గంగాధర ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన బీజేపీ మండల శాఖ**

**గంగాధర, నవంబర్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలో తుఫాన్, అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో గంగాధర ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంజాల ప్రశాంత్ మాట్లాడుతూ "తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా



నష్టపోయారు. చేతికి వచ్చిన పంట తడిసి పాడైంది. తేమ లేకుండా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి. తడిసిన పంటలకు అంక్షలు లేకుండా కొనుగోలు చేయాలి. ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించి, మౌలిక వసతులు కల్పించి రైతులకు సౌకర్యం కల్పించాలి" అని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోతే, రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు కోల అశోక్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తుమ్ నారాయణ, సదాల భాస్కర్, పెంచాల రాములు, రేండ్ల శ్రీనివాస్, వడ్నాల రాజు, ఆకుల మనోహర్ పటేల్, దాసరి ఆంజనేయులు, తాళ్ల రాజశేఖర్, చిందం ఆంజనేయులు, సుంకరి అనిల్, కొమురయ్య, పృథ్వీ గౌడ్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావోపై అవగాహన

**-హుజురాబాద్ మున్సిపల్ ఆఫీస్‌లో పిసిపిఎన్ డిటి యాక్ట్ పై చర్చ**

**హుజురాబాద్, నవంబర్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపల్ ఆఫీస్‌లో బేటి బచావో బేటి పడావో పథకం కింద పిసిపిఎన్ డిటి యాక్ట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్, బి బి స్కీమ్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ అశ్విని తానాడే వాకాజీ మాట్లాడుతూ "గర్భస్థ ఆండ శిశు మరణాలు తగ్గించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. మొదటి బిడ్డగా



ఆడపిల్ల జన్మించిన తర్వాత లింగ భేదాలు లేకుండా సమాన దృక్పథం కల్పించాలి" అని సూచించారు.కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# క్లెయిమ్ చేయని ఆస్తులపె అవగాహన కల్పించాలి

**ఉద్గమ్ పోర్టల్ ప్రాధాన్యతను వివరించిన కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, నవంబర్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం బ్యాంకులు, భీమా సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ పమేలా సత్పతి, క్లెయిమ్ చేయని డిపాజిట్లు, బీమా, పీఎఫ్, షేర్లపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. దేశవ్యాప్తంగా రెండు లక్షల కోట్లకు పైగా క్లెయిమ్ చేయని ఆస్తులు ఉన్నాయని, అర్హులైన పౌరులకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం "ఉద్గమ్" పోర్టల్‌ను ప్రవేశపెట్టిందన్నారు. డిసెంబర్ 31 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, గ్రామాల వారీగా స్టాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్ చొరవతో రెండు నెలల్లో కొన్ని ఖాతాలు పరిష్కారమయ్యాయని డీజీఎం సోలంకి తెలిపారు. ఎస్ఎల్‌బీసీ చైర్మన్ శ్రీహరి, యూబీఐ డీజీఎం అపర్ణ రెడ్డి, ఆర్బీఐ ఏజీఎం యశ్వంత్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో బ్యాంకుల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం ఇవ్వాలి

**-తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బీజేపీ హుజురాబాద్ పట్టణ శాఖ**

**హుజురాబాద్, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మొంతా తుఫాన్, అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల పట్టణ అధ్యక్షులు రాముల కుమార్ తూర్పాటి రాజు నేతృత్వంలో తహసీల్దార్ కనకయ్యకు వినతిపత్రం అందజేశారు. జూపాక గ్రామంలో 25 ఎకరాల్లో కోసిన వరి ధాన్యం కొట్టుకుపోయిందని, 500 ఎకరాల్లో



కోతకు సిద్ధంగా ఉన్న పంట నీట మునిగిందని తెలిపారు. "తడిసిన ధాన్యాన్ని తాలు, తరుగు పేరుతో నిబంధనలు పెట్టకుండా తక్షణమే కొనుగోలు చేయాలి. గిట్టుబాటు ధరతో పాటు బోనస్ చెల్లించాలి. నష్టపరిహారం వెంటనే ఇవ్వాలి" అని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రావుల వేణు, గంగిశెట్టి ప్రభాకర్, నర్ర శ్రీనివాస్ రెడ్డి, గంగిశెట్టి రాజు, నల్ల సుమన్, నరెడ్ల చైతన్య రెడ్డి, పెరుమాండ్ల దేవగౌడ, మేకల ప్రసన్నకుమార్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంటి తుడుపు చర్యలు కాదు నష్టపరిహారం తప్పనిసరి

**వరి పంటకు 25,000, పత్తికి 50,000 ఇవ్వాలి: ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

**హుజురాబాద్, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తుఫాన్, అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారిని కంటి తుడుపు చర్యలతో కాకుండా న్యాయంగా ఆదుకోవాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పంట నష్టం ప్రాంతాలను పరిశీలించి, రైతులను ఓదార్చారు. "హుజురాబాద్‌లో 30 వేల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగింది. కానీ అధికారులు కేవలం 825 ఎకరాలకే



నష్టం జరిగినట్టు నివేదికలు ఇవ్వడం దారుణం. ప్రతి గ్రామంలో క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులైన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి. వరికి ఎకరాకు 25,000, పత్తికి 50,000 చెల్లించాలి" అని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చలేదని, రైతు భరోసా, బోనస్, రుణమాఫీ, కౌలు రైతులకు 76,000, ఆటో కార్మికులకు 12,000, నిరుద్యోగులకు 2 లక్షలు, విద్యార్థులకు విద్యా భరోసా కార్డు వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. "ప్రజలు కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో నిలదీయాలి. హామీలు నెరవేర్చే వరకు ప్రభుత్వంపై నిరంతర పోరాటం చేస్తా" అని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.

# రైతులకు ఎకరాకు 30-50 వేల పరిహారం ఇవ్వాలి

**తానిపర్తి స్రవంతి మోహన్ రావు డిమాండ్**

**ఎలిగేడు, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మొంథా తుఫాను ప్రభావంతో ఎలిగేడు మండలంలోని రాములపల్లి, ర్యాకల్దేవపల్లిలో వరి పంటలు తీవ్రంగా నష్టపోయాయని మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు తెలిపారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక BRS నాయకులు నష్టపరిస్థితిని పరిశీలించారు."రైతులు మూడు రోజులుగా ఇబ్బందులు పడుతున్నా, ఒక్క ప్రభుత్వ అధికారి లేదా కాంగ్రెస్ నాయకుడు కూడా పరామర్శకు రాలేదు. నష్టపరిహారంగా ఎకరాకు 30,000 నుంచి 50,000 చెల్లించాలి. లేకపోతే రైతులు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెబుతారు" అని



హెచ్చరించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాంరెడ్డి, మాజీ రైతుబంధు డైరెక్టర్ రాజకోమురయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**విజేతలకు బహుమతులు అందజేసిన ఎస్ఐ నరేష్**







**ఎలిగేడు, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మై భారత్, యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా స్థాయి క్రీడా పోటీలు ముగిశాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సబ్ ఇన్స్పెక్టర్ నరేష్, "క్రీడాకారులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి. ప్రతి ఒక్కరు ఒక గేమ్ ఎంచుకొని ప్రతిరోజూ క్రీడలు ఆడాలి" అని సూచించారు. వాలీబాల్‌లో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్, కబడ్డీలో జెఎన్టియు మంథని, మహిళా కబడ్డీలో జెఎన్టియు జట్టు ప్రధాన స్థానాల్లో నిలిచాయి. విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో సైకాలజిస్ట్ భూమేష్, ఐటీఐ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వాలీబాల్ సెక్రటరీ రవీందర్, కబడ్డీ సెక్రటరీ కర్ణాకర్, మై భారత్ వాలంటరీ మహేష్, గణేష్, యువశక్తి సభ్యులు, ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

## దుబ్బతండా రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించాలి

**-బీజేపీ కార్యదర్శి బానోత్ అనిల్ నాయక్ డిమాండ్**



**హుస్నాబాద్, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అక్కన్నపేట మండలం మల్చేరు గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బతండా రోడ్డు పరిస్థితిని బీజేపీ మండల కార్యదర్శి బానోత్ అనిల్ నాయక్ పరిశీలించారు. తండా రహదారి పూర్తిగా అస్తవ్యస్తంగా మారి, గిరిజనులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.'మంత్రి పొన్నం ప్రభాకర్ తండాలకు రోడ్లు sanction చేశానని చెబుతున్నా, వాస్తవ పరిస్థితి దారుణంగా ఉంది. కొంతమంది కాంగ్రెస్ నాయకులు కమిషన్ల కోసం తప్పుడు సమాచారం ఇస్తున్నారు. రోడ్డు పూర్తయిందని ప్రచారం చేయడం అబద్ధం" అని ఆరోపించారు. మండలంలోని ఇతర తండాల పరిస్థితి కూడా ఇదే తరహాలో ఉందని పేర్కొంటూ, అధికారులను నియమించి వారం రోజుల్లోపే దుబ్బతండా రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేదంటే బీజేపీ తరపున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

## విజిలెన్స్ ధర్మాన్ని నిలబెట్టుకుందాం

**హుస్నాబాద్ ఆర్టీసీ డిపోలో అవగాహన వారోత్సవం**




**హుస్నాబాద్, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విజిలెన్స్ అవగాహన వారోత్సవం హుస్నాబాద్ ఆర్టీసీ బస్సు డిపోలో కొనసాగుతోంది. అక్టోబర్ 27న ప్రారంభమైన ఈ కార్యక్రమం నవంబర్ 2 వరకు జరుగుతుంది. ఎస్టీఐ మురళి, హెడ్ కానిస్టేబుల్ రంజిత్ నేతృత్వంలో సిబ్బందితో ప్రతిజ్ఞ నిర్వహించారు. "నైతిక వ్యాపార పద్ధతులు పాటిస్తూ, లంచాలు ఇవ్వం, తీసుకోం. విజిల్ బ్లోయర్ విధానం ద్వారా ఫిర్యాదులు, మోసాలను నివేదిస్తాం" అని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిపో సూపరింటెండెంట్ కట్టమల్లు, అకౌంటెంట్ లక్ష్మారెడ్డి, కానిస్టేబుల్ శివశంకర్, లీడింగ్ హెడ్ పోశయ్య, డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలి

**- మడద గ్రామంలో పంట పొలాలను పరిశీలించిన బీఎస్పీ నేతలు**



**హుస్నాబాద్, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ మండలం మడద గ్రామంలో వరి, మొక్కజొన్న, పత్తి పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని బీఎస్పీ పార్టీ నేతలు పేర్కొన్నారు. కోతకు సిద్ధంగా ఉన్న వరి మొలకలు రావడం, నీటి ప్రవాహం తగ్గకపోవడం వల్ల పంట పూర్తిగా నాశనమైందని తెలిపారు. బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ నేతృత్వంలో పంట పొలాలను పరిశీలించిన నేతలు, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం, విత్తనాలు, ఎరువులు తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటేష్, ఎలగందుల శంకర్, పోతుల రవీందర్, వెలుపల రాజు, బోయిన బాబు, హనుమంతు, దుంద్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్ ను కలిసిన ఉప్పు సత్యనారాయణ...


**సూపరింటెండెంట్ లకు ఏవో హెూదా కల్పించండి...**
**జాక్ట్ లను జూనియర్ అసిస్టెంట్లుగా మార్చండి...317**
**జీవో భాదిత ఉద్యోగులకు న్యాయం చేయాలని వినతి**



**హైదరాబాద్, నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్):** టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ ప్రెసిడెంట్ మారం జగదీశ్వర్ ను కలిసి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ ప్రధానమైన డిమాండ్ల గురించి విన్నవించటం జరిగింది. అదేవిధంగా నవంబర్ 2న నల్లగొండలో జరగనున్న షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం వివరాలు తెలియజేయడం కూడా జరిగింది. ఈ సమావేశంలో చర్చించనున్న మినిస్టీరియల్ స్టాఫ్ కు సంబంధించిన డిమాండ్లను వివరించడమైనది. అదేవిధంగా ముఖ్యమైన, ప్రధానమైన, అత్యవసరమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఆ డిమాండ్ల మీదనే ఆదివారం జరగనున్న కార్యవర్గ సమావేశంలో ప్రధాన ఏజెండాగా చర్చించనున్న విషయం తెలిసిందే.
సూపరింటెండెంట్ లకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ హెూదా కల్పించాలని,
జూనియర్ అసిస్టెంట్ కం టైపిస్టులను జూనియర్ అసిస్టెంట్లుగా మార్చే ప్రతిపాదన చేపట్టాలని,
317 జీవో బాధిత ఉద్యోగులకు తక్షణమే న్యాయం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

## నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల పరిహారం ఇవ్వాలి

**కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్**



**హుస్నాబాద్, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మెథ తుఫాను ప్రభావంతో హుస్నాబాద్ డివిజన్‌లో వరి, పత్తి పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు"రైతులు ఎకరాకు 50,000–70,000 వరకు పెట్టుబడి పెట్టి పండించిన పంట ఒక్క రోజులోనే నష్టపోయింది. ముఖ్యమంత్రి, మంత్రి పొన్నం ప్రభాకర్ ఏరియల్ సర్వే చేసినా, ఎకరాకు 10,000 మాత్రమే ప్రకటించడం సరైన పరిహారం కాదు" అని అన్నారు. ప్రత్యక్షంగా ప్రతి రైతు వద్దకు వెళ్లి నష్ట అంచనాలు వేయాలని వ్యవసాయ, రెవెన్యూ అధికారులను కోరుతూ, "ప్రతి ఎకరాకు 50,000 నష్టపరిహారం ఇవ్వాలి" అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## హత్యా రాజకీయాలను ఖండించిన రాయికంటి శ్రీనివాస్



**కరీంనగర్, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి సామినేని రామారావు హత్య ఘటనపై తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయి కంటి శ్రీనివాస్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "హత్యా రాజకీయాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు. రామారావు మరణం ఉద్యమాలకు తీరని లోటు" అని అన్నారు.రామారావు ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో తెల్లవారుజామున కాంగ్రెస్ మూకల కిరాయి గుండాల చేతిలో హత్యకు గురయ్యారని ఆరోపించారు. ఆయన సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, పంచాయతీ ప్రెసిడెంట్‌గా సేవలందించారని గుర్తు చేశారు."ప్రజలలో కలిసిపోయే నాయకుడిగా రామారావు అనేక ఉద్యమాలకు అంకితంగా పనిచేశారు. హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి" అని డిమాండ్ చేశారు.

## మేకల మల్లయ్య ఆశయాల బాటలో ముందుకు సాగుదాం

**-12వ వర్ధంతి సందర్భంగా సిపిఐ నేత గడిపె మల్లేశ్ పిలుపు**



**హుస్నాబాద్, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** శ్రమజీవి, ప్రజా పోరాట యోధుడు మేకల మల్లయ్య యాదవ్ 12వ వర్ధంతిని హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్‌లో ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్, నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గడిపె మల్లేశ్ మాట్లాడుతూ "మల్లయ్య యాదవ్ ఆశించిన పేదల రాజ్యం ఇంకా నెరవేరలేదు. ఆయన చూపిన ప్రజా పోరాట బాటలో నేటి యువత ముందుకు రావాలి. అప్పుడు మాత్రమే అమరవీరుల ఆశయాలు ఫలిస్తాయి" అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిపిఐ, ఎఐవైఎఫ్, మహిళా సమాఖ్య, రైతు సంఘం నాయకులు, మల్లయ్య కుమారుడు చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీఎన్జీవో సిటీ ప్రెసిడెంట్ శ్రీకాంత్ పుట్టినరోజు వేడుకలు...



**హైద్రాబాద్, నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)** తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సిటీ యూనియన్ ప్రెసిడెంట్ కే.శ్రీకాంత్ జన్మదిన వేడుకలు నాంపల్లిలోని టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా టిఎన్జీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మరియు జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీఎన్జీవో నేతలు మాట్లాడుతూ సౌమ్యుడు, మంచి మనిషి నిరంతరం ఉద్యోగస్తుల సంక్షేమ కోసం పాటుపడుతున్న టీఎన్జీవో సిటీ శాఖ అధ్యక్షుడు కే.శ్రీకాంత్ ఘనంగా జరుపుకోవడం అభినందనీయమని, అన్నారు నిరంతరం ఉద్యోగుల హక్కుల కోసం పాటుపడుతున్న శ్రీకాంత్ మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని టీఎన్జీవో నేతలు అభిలాషించారు. హెచ్ ఓ డి నుంచి సెక్రటేరియట్ కు 12.5 కోటాను సాధించడంలో శ్రీకాంత్ పాత్ర అభినందనీయం అని, అదే విధంగా ఏపీలో ఉన్న ఉద్యోగులందరినీ తెలంగాణకు రప్పించడంలో శ్రీకాంత్ కీలక పాత్ర పోషించారని నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిటీ శాఖ అసోసియేట్ ప్రెసిడెంట్ మెట్టు నాగిరెడ్డి, సెక్రటరీ హరికృష్ణ పంతులు, ఉపాధ్యక్షురాలు ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, మహేష్, రాజు, వివిధ డిపార్ట్మెంట్ నుంచి వచ్చిన టిఎన్జీవో నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల పోలింగ్

**మధ్యాహ్నం వరకు 44% ఓటింగ్ నమోదు**




**కరీంనగర్, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎన్నికల పోలింగ్ శాంతియుతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కరీంనగర్, జగిత్యాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో మధ్యాహ్నం వరకు 44 శాతం ఓటింగ్ నమోదైంది.మరికాసేపట్లో కౌంటింగ్ ప్రారంభం కానుండగా, ఫలితాల కోసం సభ్యులు, మద్దతుదారులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# కోరుట్ల పోలీస్ స్టేషన్‌కు ప్రతిభా గుర్తింపు

**ప్రశంస పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**జగిత్యాల, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో వృత్తిరీత్యా అత్యుత్తమ సేవలందించిన ఎస్ఐ లు చిరంజీవి, రాజశ్రీ, పీసీ రాజ్ కిరణ్‌లకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రశంస పత్రాలు అందజేశారు."మీ కృషి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోంది" అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ గుర్తింపు పోలీస్ విభాగాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపిస్తుందని ఆశించారు.

# అమరవీరుల వారోత్సవాలు ముగింపు

**కరీంనగర్‌లో ఘనంగా కాండిల్ ర్యాలీ**




**కరీంనగర్, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ కరీంనగర్‌లో కాండిల్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ చౌక్ నుండి ప్రారంభమైన ర్యాలీ, పోలీసు హెడ్ క్వార్టర్స్‌లోని అమరవీరుల స్థూపం వద్ద ముగిసింది.కమీషనర్ గౌష్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ డీసీపీ భీం రావు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. "ఈ ఏడాది దేశవ్యాప్తంగా 191 మంది పోలీసులు అమరులయ్యారు. కరీంనగర్ కమిషనరేట్‌లో 5 మంది ప్రాణాలర్పించారు. వారి త్యాగాలు స్ఫూర్తిదాయకం" అని సీపీ పేర్కొన్నారు.


# హనుమాన్ ఆలయ దారిలోని ఫెన్సింగ్ తొలగింపు

**-భక్తుల విజ్ఞప్తిపై స్పందించిన ఎమ్మెల్యే గంగుల**



**కరీంనగర్, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బొమ్మకల్‌లోని రాజరాజేశ్వర కాలనీలో హనుమాన్ ఆలయానికి వెళ్లే మార్గాన్ని అడ్డగించిన ఫెన్సింగ్‌ను మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్వయంగా తొలగించారు.భక్తుల రాకపోకలకు ఇబ్బందిగా మారిన ఫెన్సింగ్ విషయాన్ని కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి కు చేరుకున్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు, దిండిగాల మహేష్, కాలనీ అధ్యక్షుడు గాండ్ల లక్ష్మీనారాయణ, స్థానికులు కీర్తన, బొందవ్వ, అంజలి, స్వరాజ్యం, లక్ష్మీ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## కుర్మిద్దలో భారీ కొండచిలువ కలకలం సృష్టించింది...




**యాచారం , నవంబర్ 01 (నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :** యాచారం మండల మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలోని శనివారం ఒక వెంచర్‌లో గొర్రెల కాపరి సముద్రాల అంజయ్య, గొర్రెలు కాస్తు వెంచర్‌లోకి వెళ్లాడు ఒక గదిలో శబ్దం రావడంతో ఆ గదిలోకి వెళ్లి చూడగా 8 అడుగుల భారీ కొండచిలువ కనిపించడంతో భయపడిపోయారు... గ్రామస్తులకు సమాచారం అందించడంతో దాన్ని పట్టుకోవడానికి ఫారెస్ట్ అధికారులకు సమాచారం తెలుపగా అక్కడికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు 2గంటలపాటు శ్రమించి ఒక సంచిలో బంధించి అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి వదిలిపెట్టడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కొండచిలువను చూసేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పాములు కనిపిస్తే ఫారెస్ట్ అధికారులను సంప్రదించాలని కోరారు.

# ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా మమతా నిరసన



**కోల్‌కతా నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నవంబర్ 4 నుండి డిసెంబర్ 4 వరకు పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను ఎన్నికల సంఘం చేపట్టనుంది. ఈ నేపథ్యంలో ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిరసన చేపట్టనున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టే రోజు దీనికి వ్యతిరేకంగా మమతా కూడా కోల్‌కతా వీధుల్లో నిరసన చేపట్టనున్నారు. నవంబర్ 4న కోల్‌కతాలోని రెడ్ రోడ్ నుండి జోరాసాంకో వరకు జరిగే నిరసన ర్యాలీలో తృణమూల్ కాంగ్రెస్ ఛైర్‌పర్సన్ మమతాతోపాటు, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా పాల్గొననున్నారు. కాగా, ఎన్నికల సంఘం చేపట్టే ఎస్ఐఆర్‌కు వ్యతిరేకమని తృణమూల్ కాంగ్రెస్ స్పష్టం చేసింది.

# అక్టోబర్‌లో రికార్డు స్థాయికి యూపీఐ లావాదేవీలు




**న్యూఢిల్లీ నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పండుగ సీజన్ కావడంతో అక్టోబర్ నెలలో డిజిటల్ చెల్లింపులు సరికొత్త శిఖరాలకు చేరుకున్నాయి. ముఖ్యంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ లావాదేవీలు మునుపెన్నడూ లేనంతగా పెరిగి ఆల్-టైమ్ రికార్డు లను సృష్టించాయి.నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (%చీూజ×%) విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. అక్టోబర్ నెలలో యూపీఐ ద్వారా జరిగిన లావాదేవీలు 20.70 బిలియన్లుగా నమోదైంది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే లావాదేవీల సంఖ్యలో 25 శాతం వృద్ధి నమోదైంది. విలువ పరంగా చూస్తే అక్టోబర్‌లో రూ.27.28 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయి. ఇక రోజువారీ లావాదేవీల విలువ సగటున రూ.87,993 కోట్లుగా ఉంది (668 మిలియన్లు). ఇది గతేడాదితో పోలిస్తే 16 శాతం అధికం.ఇక గతనెల యూపీఐ ద్వారా రూ.24.90 లక్షల కోట్ల లావాదేవీలు నమోదైన విషయం తెలిసిందే. సెప్టెంబర్‌లో రోజూవారీ లావాదేవీల విలువ సగటున రూ.82,991 కోట్లుగా (654 మిలియన్లు) ఉంది. 2016లో సాధారణంగా ప్రారంభమైన యూపీఐ చెల్లింపులు ఇప్పుడు తారాస్థాయికి చేరాయి. 2017 జూన్‌లో యూపీఐ లావాదేవీల రోజువారీ సగటు 3.5 లక్షలుగా ఉండగా.. ఈ ఏడాది అవి ఆల్‌టైమ్ రికార్డుకు చేరాయి.

# కేరళకు చైనా అభినందనల

**పేదరిక నిర్మూలన మానవాళి ఉమ్మడి లక్ష్యం**



**తిరువనంతపురం నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భారతదేశంలో తీవ్ర పేదరికం నుండి విముక్తి పొందిన మొదటి రాష్ట్రంగా అవతరించినందుకు కేరళను చైనా అభినందించింది. భారతదేశంలోని చైనా రాయబారి జు ఫీహాంగ్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, కేరళ సాధించిన విజయం ఒక చారిత్రాత్మక విజయమని, పేదరిక నిర్మూలన మానవాళి ఉమ్మడి లక్ష్యమని అన్నారు. తీవ్ర పేదరికం లేని దేశం చైనా.2021లో అధికారంలోకి వచ్చిన ఎల్డీఎఫ్ మంత్రివర్గం తొలి సమావేశంలో తీసుకున్న తొలి నిర్ణయం కేరళను తీవ్ర పేదరికం నుండి విముక్తి చేయడమే. ఆహారం, ఆరోగ్యం, ఆదాయం మరియు గృహాల ప్రాథమిక అవసరాల ఆధారంగా తీవ్ర పేదరిక నిర్మూలనకు ప్రచారం జరిగింది. దీని ఆధారంగా 1032 స్థానిక సంస్థల్లో 64,006 కుటుంబాలను గుర్తించారు. వారిని తీవ్ర పేదరికం నుండి విముక్తి చేయడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యంగా పెట్టుకొని సాధించింది. భారతదేశంలో ఒక ప్రభుత్వ సంస్థ ఇటువంటి ప్రాజెక్టును చేపట్టడం ఇదే మొదటిసారి. కమ్యూనిస్ట్ చైనా తర్వాత, ప్రపంచంలో తీవ్ర పేదరికం లేని ఏకైక భూభాగం కేరళ.కేరళ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జరిగిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ కేరళను తీవ్ర పేదరికం లేని రాష్ట్రంగా ప్రకటించారు.

# వరద బాధిత రైతులకు

**-ప్రభుత్వం అండగా ఉంటుంది**

**-నష్టపరిహారం, శాశ్వత నిర్మాణాలకు చర్యలు: మంత్రి పొన్నం ప్రభాకర్**



**సిద్దిపేట, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఈ నెల 29న కురిసిన భారీ వర్షంతో హుస్నాబాద్ నియోజకవర్గంలో పంటలు, ఆస్తులు, ప్రాణ నష్టం సంభవించిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. "ప్రతి బాధిత రైతును ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. ఎవరూ అధైర్యపడవద్దు" అని పేర్కొన్నారు.హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో 90 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొట్టుకుపోయిందని, 230 మెట్రిక్ టన్నుల ధాన్యం తడవడంతో మద్దతు ధరతో కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించామని తెలిపారు. అక్కన్నపేట మండలంలో వరదలో మృత్యువాత పడ్డ ముగ్గురు, ఎనిమిది పశువుల యజమానులకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.అధిక వర్షాలతో జిల్లాలో 4844 ఎకరాల్లో వరి, 588 ఎకరాల్లో పత్తి, 51 ఎకరాల్లో మొక్కజొన్న నష్టపోయిందని, హుస్నాబాద్ నియోజకవర్గంలో 3454 ఎకరాల వరి, 454 ఎకరాల పత్తి, 37 ఎకరాల మొక్కజొన్న నష్టాన్ని గుర్తించామని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా ఎకరాకు 10,000 చొప్పున నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పారు.హుస్నాబాద్ పట్టణంలో మురుగునీరు, వరదనీరు సమస్యల పరిష్కారానికి 80 కోట్లతో డీపీఆర్ రూపొందించామని, పంచాయతీరాజ్, ఆర్&బీ రోడ్లు, కల్వర్ట పునరుద్ధరణతో పాటు శాశ్వత నిర్మాణాలకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# పాలకుర్తి నష్టపోయిన రైతులకు తక్షణ పరిహారం ఇవ్వాలి

**- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన బీజేపీ ఇన్‌చార్జి సంధ్యారాణి**




**రామగుండం, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మొంథా తుఫాను ప్రభావంతో పాలకుర్తి మండలంలో పంట పొలాలు నేలకొరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని రామగుండం బీజేపీ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి తెలిపారు. శుక్రవారం నాడు ఆమె నష్టపోయిన పొలాలను పరిశీలించారు.రైతులను ఆదుకోవాలని కోరుతూ పెద్దపల్లి కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. "ధాన్యం కొనుగోళ్లలో తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే కొనుగోలు చేయాలి" అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం ఇవ్వాలి

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన చాడ వెంకటరెడ్డి**



**హుస్నాబాద్, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చిగురుమామిడి మండలంలో భారీ వర్షాలతో వరి పంటలు, రోడ్లు, బ్రిడ్జీలు తీవ్రంగా దెబ్బతిన్నాయని సిపిఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి తెలిపారు. రేకొండ గ్రామంలో పంట పొలాలు, లో లెవెల్ బ్రిడ్జిలను పరిశీలించారు. 'ప్రభుత్వం ప్రకటించిన ఎకరాకు 10,000 నష్టపరిహారం తక్షణమే అందించాలి. రైతులకు భరోసా కల్పించాలి. రోడ్లు, బ్రిడ్జీలు, ఇండ్లకు నష్టం జరిగిన ప్రాంతాల్లో శాశ్వత నిర్మాణాలు చేపట్టాలి" అని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఐ, ఎఐవైఎఫ్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.




# ఆ హీరో సినిమాలో నటించి తప్పు చేశాను..

### వారం రోజులు అలాంటి బాధ.. మీనాక్షి చౌదరి

టాలీవుడ్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో మీనాక్షి చౌదరి ఒకరు. లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం వంటి చిత్రాలతో వరుసగా విజయాలను ఖాతాలో వేసుకున్నారు. దీంతో దక్షిణాదిలో డిమాండ్ ఉన్న హీరోయిన్ గా మారారు. కానీ ఇప్పుడు ఈ బ్యూటీ తెలుగులో సరైన అవకాశం కోసం వెయిట్ చేస్తుంది.తెలుగు, తమిళం భాషలలో వరుస సినిమాల్లో నటించి మెప్పించింది. అయితే ఓ సినిమా విషయంలో తాను తప్పు చేశానని అంటుంది మీనాక్షి. గతంలో ఓ సినిమా చేసినందుకు ఎంతో బాధపడ్డానని ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ఆ సినిమా మరేదో కాదండి. దళపతి విజయ్ నటించిన గోట్.విజయ్ దళపతి నటించిన ది గోట్ చిత్రంలో నటించింది మీనాక్షి. అయితే ఆ సినిమా విడుదల తర్వాత తన పాత్రపై సోషల్ మీడియాలో దారుణంగా ట్రోల్ చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. తన పాత్ర పై వచ్చిన విమర్శలు చూసి ఎంతో బాధపడ్డానని.. వారం రోజులు డిప్రెషన్ లోకి వెళ్లానని తెలిపింది.ఆ ట్రోల్స్ వల్ల తాను ఎంచుకునే కథలు, సినిమాలపై మరింత ఫోకస్ పెట్టాలని అర్థమైందని.. అప్పటి నుంచి తన పాత్రకు ఇంపార్టెన్స్ ఉన్న వాటినే అంగీకరించాలని నిర్ణయించుకున్నట్లు మీనాక్షి వెల్లడించింది. ఆ తర్వాత పాత్ర ప్రాధాన్యత ఉన్న సినిమాలు సెలక్ట్ చేసుకుంటుంది మీనాక్షి.ఇక లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాల తర్వాత వరుస అవకాశాలతో బిజీగా ఉంటుందని అనుకున్నారు. కానీ ఈ బ్యూటీ ఉన్నట్లుండి ఇండస్ట్రీలో సైలెంట్ అయ్యింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో నిత్యం క్రేజీ ఫోటోషూట్స్ షేర్ చేస్తూ సందడి చేస్తుంది.




# విడుదలకు రెడీగా ఆంధ్ర కింగ్ తాలూకా

ఈ నెలాఖరున 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రంతో థియేటర్లలో సందడి చేయనున్నారు కథానాయకుడు రామ్ పోతినేని. ఆయన.. భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన ఈ సినిమాని పి. మహేశ్‌బాబు తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఉపేంద్ర కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రంలోని చిన్ని గుండెలో అంటూ సాగే మెలోడీ గీతాన్ని శుక్రవారం విడుదల చేశారు. ఈ పాటకు వివేక్ – మెర్విన్ స్వరాలు సమకూర్చగా.. కృష్ణకాంత్ సాహిత్యమందించారు. మెర్విన్ సోలమన్, సత్య యామిని ఆలపించారు. ఈ పాటలో రామ్ – భాగ్యశ్రీల కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. వినూత్నమైన రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబైన ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉంది. దీన్ని ఈ నెల 28న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే దానికి ఒకరోజు ముందుగానే ఈ నెల 27న తెరపైకి తీసుకొచ్చేందుకు నిర్మాతలు నిర్ణయించినట్లు సమాచారం. త్వరలో దీనిపై స్పష్టత రానుంది.


# తనకంటే మూడేళ్ల చిన్నవాడితో రుక్మిణి వసంత్ రొమాన్స్..

### కాంతార బ్యూటీ మాముల్ది కాదయ్యో..





దక్షిణాది సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు రుక్మిణి వసంత్. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉంటుంది ఈ కన్నడ భామ. నటనపై ఆసక్తితో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టిన ఈ చిన్నది.. నెమ్మదిగా కన్నడలో అవకాశాలు అందుకుంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. కొన్నాళ్ల క్రితం సప్త సాగరాలు దాటి సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. ఇందులో అమాయకమైన నటనతో ఆకట్టుకుంది. దీంతో ఈ బ్యూటీ పేరు మారుమోగింది. ఇక ఇటీవలే రిషబ్ శెట్టి తెరకెక్కించిన కాంతార చాప్టర్ 1 సినిమాతో మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఇందులో రుక్మిణి లుక్స్, యాక్టింగ్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. దీంతో పాన్ ఇండియా లెవల్లో ఈ అమ్మడు పేరు మారుమోగుంది. కాంతార చాప్టర్ 1 తర్వాత ఆమె గురించి తెలుసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు జనాలు.కాంతార చాప్టర్ 1 తర్వాత రుక్మిణి వసంత్ ఇప్పుడు డ్రాగన్ చిత్రంలో నటిస్తుంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్, డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తున్న ఈ ప్రాజెక్ట్ పై భారీ హైప్ నెలకొంది. తాజాగా ఈ అమ్మడు తనకంటే మూడేళ్ల చిన్నవాడి జోడిగా నటించనున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ప్రముఖ సంగీత దర్శకుడి కొడుకుతో కలిసి నటించనున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ సంగీత స్వరకర్త ప్రస్తుతం తన కొడుకుతో కలిసి ఒక సినిమాలో పనిచేస్తున్నట్లు సమాచారం.ప్రముఖ సంగీత స్వరకర్త విద్యాసాగర్ కుమారుడు హర్షవర్ధన్ హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రానికి లింగుసామి దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో హర్షవర్ధన్ జోడిగా రుక్మిణి వసంత్ నటించనున్నట్లు టాక్. త్వరలోనే శ్రీలంకలో షూటింగ్ ప్రారంభం కానుంది. హర్షవర్ధన్ నటి రుక్మిణి వసంత కంటే మూడేళ్లు చిన్నవాడు కావడం గమనార్హం.




# రామ్ చరణ్ 'పెద్ది' నుంచి జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్ రిలీజ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం శ్రీలంకలో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు మేకర్స్. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి కథానాయికగా నటిస్తున్న బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో జాన్వీ అచ్చియమ్మా అనే పాత్రలో కనిపించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందులో జాన్వీ క్రికెట్ కామెంటేటర్‌గా కనిపించనుంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 2026 మార్చి 27న విడుదల కానుంది.బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో రామ్ చరణ్‌తో పాటు కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తుండగా, రత్నవేలు సినిమాటోగ్రఫీ, కొల్లా అవినాష్ ఆర్ట్ డైరెక్షన్, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. జగపతిబాబు, దివ్యేందు భట్టాచార్య వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వృద్ధి సినిమాస్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.